# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY // తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 53 | విశాఖపట్నం | 23-11-2025 ఆదివారం | చీఫ్ ఎడిటర్ : ఎస్.ఎస్. రాజు | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 53 | VISAKHAPATNAM | 23-11-2025 SUNDAY | CHIEF EDITOR: S.S. RAJU | Pages:8 | Rate: Rs.5/-



రిపోర్టర్లు కావలెను

పతాకం న్యూస్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు శ్రీకాకుళం, పాడేరు, గోదావరి జిల్లాలు తో పాటు ఆంధ్రప్రదేశ్‌లో గల రాయలసీమ, జిల్లాలో జిల్లా రిపోర్టర్స్ కావలెను.
అనుభవం ఉన్న వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును.
ప్రతి వార్త ఉన్నది ఉన్నట్టుగా రాసి చూపిద్దాం రండి...

ఆఫీస్ ఇంఛార్జ్ : ఎల్.కృష్ణ రావు

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

9516171797, 9849349934




# రోజురోజుకు పెరిగిపోతున్న ధనుంజయుడు ఆగడాలు

- సీఎం చంద్రబాబును కలవనున్న టీజేఫ్ బృందం
- ధనుంజయరావు అవినీతి అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో ఎంక్వయిరీ చేయించాలని డిమాండ్
- ఆయుష్ శాఖను బురిడీ కొట్టిన డిడి
- తవ్వే కొద్ది అవినీతి అక్రమాలు దారుణమైన అరాచకాలు
- టీజేఫ్ ఇచ్చిన ఫిర్యాదులు నొక్కిపెట్టమని చెప్పిన మంత్రులు పిఏ అంట !!
- డిడి ధనుంజయరావు పై ఫిర్యాదుల్ని నొక్కి పెట్టాలని బినామీ డాక్టర్ రఘు మంత్రుని కోరారు అంట!
- పతాకం న్యూస్ వరుస కథనాలపై డిడి ధనుంజయ రావు విఆర్ పెట్టే ఆలోచనలో ఉన్నాడంట

(పతాకం మేజర్ న్యూస్)

**డిడి ధనుంజయ్ రావు ఆగడాలు రోజు రోజుకు పెరుగుపోతున్నాయి. తనపై వచ్చిన ఫిర్యాదులను క్రింది స్థాయి అధికారుల నుండి ఫైల్‌ను పై అధికారులకు ఇవ్వనీయకుండా అడ్డంకులు సృష్టిస్తున్న డిడి ధనుంజయ రావు. కనీవినీ ఎరగని రీతిలో ఆయుష్ శాఖని భ్రష్టు పట్టిస్తున్నాడు..**

తెలుగు జర్నలిస్ట్ ఫ్రంట్ ఆధ్వర్యంలో మరియు పతాకం న్యూస్ చీఫ్ ఎడిటర్ కలిపి మంత్రి లోకేష్ మరియు హెల్త్ మినిస్టర్ సత్య కుమార్ యాదవ్‌కి ఇచ్చిన ఫిర్యాదులను విచారణ జరగనీయకుండా E office file నెం 2429442 ఆయన అనుచర అధికారుల గణం దీనికి వత్తాసు పలుకుతున్నారంటే ఎంత వరకు ఆయుష్ శాఖని తన గుప్పట్లో పెట్టుకున్నాడో దీనిని బట్టి డిడి ధనుంజయరావు ఆయుష్ శాఖ తనసొంతమని అర్ధమవుతుంది. ఇదే విషయంపైన ఐఏఎస్ అధికారులను కూడా తప్పుదోవ పట్టించి ఫిర్యాదులను బయటకు రానీయకుండా నొక్కి పెడుతున్నారంటే డిడి ధనుంజయ రావు అరాచకాలు ఆయుష్ శాఖని గుప్పట్లో పెట్టుకొని బినామీ పేర్లతో దోచుకుంటున్న దొంగే డిడి ధనుంజయ్ రావు.

సాక్షాత్తు కూటమి ప్రభుత్వంలో ఉన్న ముఖ్యమంత్రి తర్వాత ముఖ్యమంత్రి స్థాయి మంత్రి లోకేష్‌కు టీజేఎఫ్ ఇచ్చిన ఫిర్యాదులను నొక్కి పెడుతున్నారంటే (E office file నెం 2429442 ) దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. ఐఏఎస్ అధికారులు దగ్గర నుంచి సెక్రటేరియట్‌లో ఉన్న అధికారులను తప్పుదోవ పట్టిస్తున్న డిడి ధనుంజయ్ రావు ఆయుష్ శాఖలో ఎంత ఘటికుడో అర్థం చేసుకోవచ్చు.

మంత్రి చెప్పినా, రాసి ఇచ్చినా ఫిర్యాదుని కూడా బయటికి రానియ్యకుండా తొక్కుపెడుతున్నారంటే అర్థం చేసుకోవచ్చు. ఆయుష్ శాఖలో జరిగిన అవినీతి ఎవరికి అంతు చిక్కని విధంగా జరిగిందని ఆయుష్ శాఖలో ప్రతి ఒక్కరిని అడిగిన ఇదే మాట చెబుతున్నారు. ఈ శాఖకు సంబంధించి హెల్త్ మినిస్టర్‌గా ఉన్న సత్యకుమార్ యాదవ్‌కు ఇచ్చిన ఫిర్యాదు ఎక్కడికి వెళ్ళింది.. ఫిర్యాదు విషయంలో విచారణ చేయకుండా ఏ విధంగా నొక్కి పెట్టిన ఉంచిన డిడి ధనుంజయ్‌రావు. ఆయన మీద అనేక అవినీతి ఆరోపణలు ఉన్నా కూడా హెల్త్ మినిస్టర్ పీఏ, డిడి పై విచారణ చేయవద్దని బయటికి రానియ కుండా చూడమని పీఏ అన్నారని ఆఫీసులో గుసగుసలు వినబడుతున్నాయి! దీన్ని బట్టి డిడి ధనుంజయ రావు ఒకపక్క పై అధికారులు మరియు మంత్రులు పిఏ లును అందరూ నా వెంట ఉంటారని నాకు అండగా ఉండేది వీళ్లంతా నా మనుషులనే అని చెప్పుకుంటున్నారంట డిడి ధనుంజయరావు.

ఇదిలా ఉంటే డీడీకి బినామీగా ఉన్న డాక్టర్ రఘుని మరియు ఒక ఎనిమిది మంది డాక్టర్ల వరకు కలిపి హెల్త్ మినిస్టర్ ని కలిసి వచ్చారు అంట. దయవుంచి మా డీడీపై ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా బయటికి రానియకుండా చూడమని చెప్పారంట... మాకు డిడి ధనుంజయరావు దేవుడని ఆయన వెంట మేమంతా ఉన్నామని డాక్టర్ రఘు హెల్త్ మినిస్టర్ పీఏతో అన్నారంట. వీళ్లంతా కలిసి చేసినటువంటి దుర్మార్గాలు, ఆయుష్ శాఖను భ్రష్టు పట్టించి అవినీతికి పాల్పడినటువంటి వాళ్ళు వెళ్లి చెబితే పీఏ విన్నారంట. దీన్ని నిమిత్తమే టీజీఎఫ్ ఇచ్చిన ఫిర్యాదుని బయటికి రానికుండా చూడమని డాక్టర్ రఘు బృందం హెల్త్ మినిస్టర్ పీఏను కోరారని తెలిసింది. 3900 మంది సభ్యులు ఉన్న(ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా పాత్రికేయులు) టీజేఎఫ్ (తెలుగు జర్నలిస్ట్ ఫోరం)సంఘం ఇచ్చిన ఫిర్యాదులను సైతం లెక్కచేయక(మంత్రి లోకేష్‌కు ఇచ్చిన లేటర్‌ను) కూడా తొక్కి పెట్టిన వైనం చూస్తే డిడి ధనుంజయరావు ఎంత ఘటికుడో అర్థం అవుతుంది.

త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు అపాయింట్‌మెంట్ తీసుకొని డిడి ధనుంజయరావు అవినీతి అరాచకాలపై సిట్టింగ్ జడ్జితో ఎంక్వయిరీ చేయించాలని సీఎం చంద్రబాబును కోరన్నట్లు టీజీఎఫ్ తెలిపింది.



# జాబ్‌మేళాలో జాబులు తక్కువ.. ఫ్లెక్సీలు ఎక్కువ

(పతాకం మేజర్ న్యూస్)

పారిశ్రామిక ప్రాంతంలో శుక్రవారం ప్రభుత్వ విప్ పి గణబాబు ఎంతో అర్భాటంగా నిర్వహించిన జాబ్ మేళా లో జాబ్ లు కంటే ప్రచారం కోసం ఏర్పాటు చేసిన ఫ్లెక్స్ లే ఎక్కువగా ఉన్నాయని యువతంతా ఆరోపిస్తున్నారు. మేళా లో యువతకు ఇచ్చిన ఉపాధి లో చాలా వరకు పూట భత్యం లా దుకాణాల్లో పనిచేసే ఉద్యోగాలే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గణబాబు సారధ్యం వహించే నియోజక వర్గం పశ్చిమం లో స్థానికంగా పదుల సంఖ్యలో పరిశ్రమలు ఉన్నప్పటికీ ఆయా పరిశ్రమాల్లో యువతకి ఉపాధి కల్పించకుండా, చదుకున్న నిరూద్యోగులకు పనికిరాని ఉద్యోగాలను తూతూ మంత్రాంగ నిర్వహించారాని అటు స్థానికులు, ఇటు యూనియన్ నాయకులు బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు. మరోవైపు స్థానికులకు సైతం హె చ్ పీ ఎల్, కోరమాండల్, షిప్ యార్డ్, డాక్ యార్డ్, ఎస్‌బీసీ, ఆర్‌సీ ఎల్, ఐఓసీ కార్పొరేషన్, ఆలు ఫ్లొరైడ్, హిందూ స్థాన్ ఫాల్మర్స్, సిమెంట్ ఫ్యాటరీ ఇలా ఉన్నటువంటి పేరున్న సంస్థల్లో స్థానికులను కాదని, పక్క రాష్ట్రలకు చెందిన వారికే పిలిచి మరి గుత్తేదారులు ఉపాధి ఇస్తున్న సరే.

లేబర్ డిపార్ట్మెంట్ ఉన్నాతది కారులు, ప్రజాప్రతినిధులు కనీసం పట్టించుకోనే పరిస్థితి లేదు. ఇది

జనమేరిగిన సత్యం. ఒకప్పుడు పరిశ్రమాల్లో పనిచేసి ఎంతో హొందగా బతికినా ఒప్పంద కార్మికులు, ప్రస్తుతం ఉపాధి లేక కార్మిక కుటుంబాలు రోడ్డునా పడుతున్న సంబంధిత అధికారులు, ప్రజాప్రతి నిధులు పరిశ్రమల గుత్తేదారులతో కుమ్మక్కై కార్మిక కష్టాలను చూసి చూడ నట్టుగా వ్యవహరిస్తున్నారని, కార్మిక చట్టాలపై పోరాటాలు చేసే యూనియన్ నాయకులను, నిరసనలు చేయకుండా కార్మికులను పోలీసులతో బెదిరింపులకు పాల్పడుతున్నప్పటికి, పోలీస్ ఉన్నతదధి కారులు, కూటమి పాలకులు చోధ్యం చూస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పడైనా లేబర్ డిపార్ట్మెంట్ ఉన్నతధికారులు, పాలకులు మేల్కొని ప్రదానంగా యువతకు, స్థానికులకు పరిశ్రమాల్లో ఉపాధి తో పాటు కార్మిక చట్టాలు, ఈఎస్ఐ., పీఎఫ్ అమలయ్యేలా చూడాలని, కార్మికులు పనిచేసే ప్రదేశాల్లో ఆయా కంపెనీ ల్లో కనీసం తాగునీరు, భోజనాలు చేయడానికి షెల్టర్లు ఏర్పాటు చేయాలని కార్మికులు, యూనియన్ నాయకులు, ముఖ్యంగా స్థానికులు కోరుతున్నారు.

### ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యుల నిర్లక్ష్యం.. 8 నెలల గర్భిణి మృతిపై

# సీఎం చంద్రబాబు ఆగ్రహం



**అమరావతి, పతాకం న్యూస్:** ప్రభుత్వాసుపత్రుల్లో వై ద్యుల నిర్లక్ష్యం కారణంగా జరిగిన ఘటనలు చర్చనీ యాంశంగా మారాయి. కాకినాడ, రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సేవల్లో నిర్లక్ష్యంపై ఏపీ సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం చూపిన వైద్యులు, సిబ్బందిపై చర్యలకు ఆదేశించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత వైద్య సిబ్బందిపై పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సూచించారు. కాకినాడ జీజీహెచ్‌లో మృతి చెందిన గర్భిణి కుటుంబానికి సాయం అందించాలని సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు తెలిపారు. కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో జరిగిన ఘటనలో, తాళ్లరేవు మండలం గడిమొగ గ్రామానికి చెందిన 8 నెలల గర్భిణి మల్లేశ్వరి వైద్యుల నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోయారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో 55 ఏళ్ల రోగికి అక్టోబర్ 2025 తేదీకి గడువు ముగిసిన మందులను నవంబర్ 8న అక్కడ ఆసుపత్రి వర్గాలు ఇచ్చాయి. వాటిని వాడిన రోగి మరింత అనారోగ్యం పాలయ్యారు. ఈ రెండు ఘటనలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం (తరువాయి 2వ పేజీలో)

పతాకం న్యూస్
APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

### విచారకరం!

శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థల మధ్య సమతుల్యతను నిర్ధారించడంలో అర్థవంతమైన పాత్ర పోషించవలసిన న్యాయస్థానాలు అందుకు వెనుకాడరాదు. కానీ ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం గురువారం నాడిచ్చిన తీర్పు రాజ్యాంగ సమస్యలకు శాశ్వత పరిష్కారం కనుగొనే బదులు, సమస్య ను మరింత క్లిష్టతరం చేయడం విచారకరం. ఒకవైపు బిల్లులకు అనుమతి ఇవ్వడానికి సమయాన్ని నిర్ణయిం చలేమని పేర్కొంటూనే మరోవైపు "గవర్నర్‌ను నిర్ణీత సమయ పరిమితిలో నిర్ణయం తీసుకోమని ఆదేశించ డానికి న్యాయస్థానం పరిమిత న్యాయ సమీక్ష అధికారాన్ని ఉపయోగించగలదు" అని తెలిపింది. మరి సమయ పరిమితి అంటే ఏమిటో ఎవరు నిర్ణయిస్తారు? రాజ్యాంగం నిర్దేశించిన అధికారాల విభజన (సెపరేషన్ ఆఫ్ పవర్స్) అంశాన్ని నిర్దిష్టపర్చవలసిన సర్వోన్నత న్యాయస్థానం తన రాజ్యాంగ విహిత బాధ్యతను తప్పించుకోవడంగా భావించ వలసి వుంటుంది. రాజ్యాంగ స్ఫూర్తిని పూర్తిగా సమర్థిస్తూ, శాసనసభలు ఆమోదించే బిల్లులపై గవర్నర్లు నిర్దిష్ట కాలపరిమితిలోపు నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశిస్తూ 2025 ఏప్రిల్ 8న సుప్రీంకోర్టు ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. రాజ్యాంగంలో పేర్కొన్న విషయాలు మరియు పదాలను స్పష్టమైన భాషలో నిర్వచించడం ద్వారా ఆ తీర్పు ప్రజా స్వామ్య పాలన పట్ల ఆశ కలిగించడంతోపాటు సమాఖ్య వాదాన్ని బలోపేతం చేసింది. దాంతో గవర్నర్లు, రాష్ట్రపతి రాజ్యాంగ విరుద్ధమైన చర్యలకు ముగింపు పలకవలసిన పరిస్థితి ఏర్పడింది. శాసనసభ ఆమోదించిన బిల్లుపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని, బిల్లును నిరవ ధికంగా నిలిపివేసే అధికారం గవర్నర్లకు లేదని స్పష్టం చేసిన ధర్మాసనం రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పటి నుండి ఉన్న అస్పష్టతను పరిష్కరించింది. అప్పటి నుండి కేంద్ర ప్రభుత్వం మరియు బిజెపి ఈ చారిత్రాత్మక తీర్పును తీవ్రంగా విమర్శించాయి. తీర్పులోని కొన్ని చట్టపరమైన అంశాలపై రాజ్యాంగంలోని ఆర్టికల్ 143 కింద రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు. బిల్లులపై నిర్ణయం తీసుకోవడానికి రాష్ట్రపతి మరియు గవర్నర్లు కాలపరిమితిని నిర్ణయించలేరని మరియు న్యాయపరమైన ఉత్తర్వు ద్వారా కాలపరిమితిని నిర్ణయించడం రాజ్యాంగ విరుద్ధమని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఇప్పుడు తీర్పు చెప్పింది. రాజ్యాంగ ధర్మాసనం అభిప్రాయం ఆందోళన కలిగించే విషయం. ఇంతకుముందే నిర్ణయించబడిన అంశంలో తాజాగా అస్పష్టతను సృష్టించింది. ఈ తీర్పు కేంద్ర ప్రభుత్వం గవర్నర్లను ఉపయోగించి ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో రాజ్యాంగ సంక్షోభం సృష్టించడానికి మరోసారి అవకాశాన్నిస్తోంది. సమాఖ్యవాదం మరియు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఈ తీర్పు సహాయపడదు. అసెంబ్లీ ఆమోదించిన బిల్లులపై అనవసరమైన జాప్యం మరియు రాజ్యాంగ విరుద్ధ చర్యలకు ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఎటువంటి పరిష్కారాన్ని ప్రతిపాదించలేదు. ప్రస్తుత పరిస్థితిలో ఇది అనిశ్చితి మరియు ఆందోళనను సృష్టిస్తుంది. గవర్నర్ ఎన్నికైన ప్రభుత్వ సలహా మేరకు వ్యవహరించాలని, మరో అధికార కేంద్రంగా మారకూడదని సుప్రీంకోర్టు అనేక తీర్పుల్లో పదే పదే ఎత్తి చూపింది. గురువారం కూడా ఈ అంశాలను నొక్కి చెప్పింది. బిల్లులపై నిర్ణయాలు తీసుకోవడంలో రాష్ట్రపతి, గవర్నర్ విచక్షణాధి కారాలు కలిగి ఉంటారు. అయితే, స్పష్టమైన కారణాలు లేకుండా గవర్నర్లు ఆమోదం తెలపకుండా బిల్లులను నిలిపివేయడం సరికాదు. ఇది సమాఖ్యవాదం మరియు ప్రజాస్వామ్య ప్రయోజనాలకు విరుద్ధమని కోర్టు పదే పదే చెప్పింది. ఆమోదం పొందని బిల్లులను గవర్నర్ అభిప్రాయంతో అసెంబ్లీకి తిరిగి పంపాలి. వాటిని నిరవధికంగా నిలిపివేయరాదు. గవర్నర్ల చర్యలు కొంతవరకు న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయని పేర్కొన్నా.. ఈ తీర్పులో నిర్ణయాత్మకంగా స్పష్టీకరించలేదు. వాస్తవానికి, తమిళనాడు కేసులో తీర్పును, సుప్రీంకోర్టు గతంలో జారీ చేసిన తీర్పులను తిరస్కరించే విధంగా ఈ తీర్పులో అభిప్రాయం వ్యక్తమైంది. వివిధ రాష్ట్రాల్లో ఉన్న రాజ్యాంగ సమస్యలకు శాశ్వత పరిష్కారం కనుగొనే బదులు, కోర్టు సమస్యను మరింత క్లిష్టతరం చేయడం విచారకరం.

## ఇసుక అక్రమ రవాణా కోసం
## చెక్ డ్యామ్‌నే కూల్చేశారు



**పెద్దపల్లి జిల్లా, పతాకం న్యూస్:** పెద్దపల్లి జిల్లాలో ఇసుక మాఫియా బరితెగించింది. అక్రమ రవాణాకు అడ్డుగా ఉందని భావించి, ఏకంగా ఓ చెక్ డ్యామ్‌నే కూల్చివేసింది. ఓదెల మండలం గుంపుల గ్రామం వద్ద మానేరు వాగుపై ఇటీవలే నిర్మించిన ఈ చెక్ డ్యామ్‌ను గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. ఈ ఘటన నిన్న రాత్రి జరిగి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. విషయం తెలుసుకున్న నీటిపారుదల శాఖ అధికారులు ఈ ఉదయం ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. దుండగుల దాడిలో చెక్ డ్యామ్‌కు చెందిన మూడు ప్యానళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని గుర్తించారు. దీంతో డ్యామ్‌లో నిల్వ ఉన్న నీరంతా వృథాగా దిగువకు ప్రవహిస్తోంది. వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలించేందుకే దుండగులు ఈ దుశ్చర్యకు పాల్పడి ఉంటారని అధికారులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. ప్రభుత్వం ఇటీవలే రూ.23 కోట్లకు పైగా వ్యయంతో ఈ చెక్ డ్యామ్‌ను నిర్మించింది. రైతుల ప్రయోజనాల కోసం నిర్మించిన ప్రభుత్వ ఆస్తిని కొందరు స్వార్థం కోసం ధ్వంసం చేయడంపై స్థానికంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఘటనపై అధికారులు విచారణ చేపట్టారు.

## తెలంగాణ డీజీపీ సమక్షంలో లొంగిపోయిన 37మంది మావోయిస్టులు




**హైదరాబాద్, పతాకం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో మొత్తం 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యల సాంబయ్య అలియాస్ ఆజాద్, నారాయణ అలియాస్ రమేశ్, సోమ్‌దా అలియాస్ ఎర్ర ఉన్నారని డీజీపీ వెల్లడించారు. మిగిలిన 34 మంది మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారని తెలిపారు. డీజీపీ వివరాల ప్రకారం లొంగిపోయిన వారిలో ముగ్గురు డివిజనల్ కమిటీ సభ్యులు, 9 మంది ప్రాంతీయ కమిటీ సభ్యులు, 22 మంది దళ సభ్యులుగా ఉన్నారు. వీరంతా తమ వద్ద ఉన్న ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. డీజీపీ మాట్లాడుతూ అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి చేసిన పిలుపుకు స్పందించి మావోయిస్టులు సమాజ ప్రధాన ప్రవాహంలో కలవడానికి ముందుకొచ్చారని చెప్పారు. ఆజాద్‌పై రూ.20 లక్షలు, నారాయణపై రూ.20 లక్షల రివార్డు ఉండగా, మొత్తం లొంగిపోయిన మావోయిస్టులందరిపై కలిపి రూ.1.41 కోట్లు రివార్డు ఉందని తెలిపారు. ఆ మొత్తాన్ని వారికే అందజేయనున్నట్టు చెప్పారు. తెలంగాణకు చెందినవారికి పునరావాస ప్యాకేజీ కూడా ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. అలాగే తెలంగాణకు చెందిన మరో 59 మంది మావోయిస్టులు ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని డీజీపీ వెల్లడించారు. వారిలో ఐదుగురు కేంద్ర కమిటీ సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, పాక హనుమంతు అలియాస్ గణేశ్, బడె చొక్కారావు అలియాస్ దామోదర్ ఉన్నారని చెప్పారు. ఇంకా అండర్‌గ్రౌండ్‌లో ఉన్న మావోయిస్టులు కూడా త్వరితంగా లొంగిపోవాలని డీజీపీ శివధర్‌రెడ్డి కోరారు.

## సబ్బవరంలో మన పల్లెకు - మన ఎమ్మెల్యే
### ప్రజల వద్దకు పాలనే ముఖ్య ఉద్దేశం: పంచకర్ల




**పరవాడ, పతాకం న్యూస్:** పెందుర్తి నియోజకవర్గం, సబ్బవరం మండలంలో శనివారం చేపట్టిన మన పల్లెకు - మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు సబ్బవరం మండలంలో పలు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేసి కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. ఎమ్మెల్యేతో పాటుగా సబ్బవరం మండలం అన్ని శాఖల మండల అధికారులు పాల్గొన్నారు. ముందుగా బోదవలస గ్రామంలో ఇంటింటికి వెళ్లి గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అదే గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న ఎమ్మెల్యేకు గ్రామ పెద్దలు పలు వినతులు అందచేశారు. గ్రామంలో సీసీ రోడ్లు, చేతిబోర్లు, గృహ నిర్మాణాలు, స్థల కేటాయింపులు, కళ్యాణమండపం నిర్మాణం వంటి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అర్జీలు స్వీకరించిన అనంతరం ఆయా సమస్యలను సంబంధిత అధికారులకు అప్పగించి పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల మాట్లాడుతూ ప్రజల వద్దకు పాలన అందించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్తమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని చెప్పారు. కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజలు సుభిక్షమైన రీతిలో జీవనం సాగించాలన్న సంకల్పంతో అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను దపాదపాలుగా సంవత్సరంలోపు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## జీ20 వేదికగా ప్రధాని మోడీ నాలుగు కీలక ప్రతిపాదనలు..



**దక్షిణాఫ్రికా:** దక్షిణాఫ్రికాలోని జొహాన్నెస్‌బర్గ్‌లో శనివారం ప్రారంభమైన జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోషి ప్రపంచానికి సరికొత్త మార్గాన్ని నిర్దేశించారు. ప్రారంభ సెషన్‌లో ప్రసంగించిన ఆయన.. ప్రపంచ అభివృద్ధి ప్రమాణాలను పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. సమ్మిళిత, సుస్థిర వృద్ధి లక్ష్యంగా పలు కీలకమైన, వినూత్నమైన నాలుగు కార్యక్రమాలను ప్రతిపాదించారు. ఆఫ్రికా ఖండం తొలిసారిగా జీ20 సదస్సుకు ఆతిథ్యం ఇస్తున్న తరుణంలో, అభివృద్ధికి కొత్త నిర్వచనం ఇవ్వడానికి ఇదే సరైన సమయమని ఆయన అభిప్రాయపడ్డారు. 'సమ్మిళిత, సుస్థిర ఆర్థిక వృద్ధి' అనే అంశంపై జరిగిన ఈ సెషన్‌లో మోదీ మాట్లాడుతూ, భారతదేశపు ప్రాచీన నాగరికతా విలువలు, ముఖ్యంగా ఏకాత్మ మానవతావాదం ప్రపంచానికి ఒక మార్గాన్ని చూపగలవని అన్నారు. అనంతరం తన ప్రసంగంలోని ముఖ్యాంశాలను 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. **నాలుగు ప్రతిపాదనలు ఇవే:** ప్రపంచ అభివృద్ధికి సంబంధించి నాలుగు వినూత్నమైన ప్రతిపాదనలను ఆయన ప్రపంచ దేశాల ముందు ఉంచారు. ప్రపంచ అభివృద్ధి పారామీటర్లను పునఃసమీక్షించి, సమ్మిళిత, సుస్థిర వృద్ధిపై దృష్టి పెట్టాల్సిన సమయం ఇదేనని మోదీ పిలుపునిచ్చారు. మొదటి ప్రతిపాదనగా, జీ20 ఆధ్వర్యంలో 'గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపాజిటరీ'ని ఏర్పాటు చేయాలని మోదీ సూచించారు. పర్యావరణ అనుకూల, సాంస్కృతిక జీవన విధానాలను పరిరక్షించే సాంప్రదాయ విజ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించేందుకు ఇది ఉపయోగపడుతుందని వివరించారు. దీనికి భారతీయ విజ్ఞాన వ్యవస్థ ప్రాతిపదికగా నిలుస్తుందని తెలిపారు. రెండో కీలక ప్రతిపాదనగా, ఆఫ్రికా అభివృద్ధికి 'జీ20-ఆఫ్రికా స్కిల్స్ మల్టిప్లయర్ ఇనిషియేటివ్'ను ప్రధాని ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా రాబోయే దశాబ్దంలో ఆఫ్రికాలో 10 లక్షల మంది సర్టిఫైడ్ శిక్షకులను తయారు చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రపంచ పురోగతికి ఆఫ్రికా అభివృద్ధి చాలా కీలకమని ఆయన స్పష్టం చేశారు. అలాగే, డ్రగ్స్-టెర్రర్ సంబంధాలను ఎదుర్కోవడంపై మరో ముఖ్యమైన ప్రతిపాదన చేశారు. ఫెంటానిల్ వంటి ప్రమాదకరమైన సింథటిక్ డ్రగ్స్ వ్యాప్తిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ అక్రమ రవాణాను అడ్డుకోవడానికి, ఉగ్రవాదానికి నిధులు అందకుండా చేయడానికి జీ20 దేశాలన్నీ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. చివరగా, 'జీ20 గ్లోబల్ హెల్త్‌కేర్ రెస్పాన్స్ టీమ్'ను ఏర్పాటు చేయాలని మోదీ సూచించారు. ఆరోగ్య అత్యవసర పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో వేగంగా స్పందించేందుకు జీ20 దేశాల వైద్య నిపుణులతో ఈ బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆయన అభిప్రాయపడ్డారు.

## దేవరాపల్లిలో కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన కల్పించిన ఎస్సై సత్యనారాయణ




**దేవరపల్లి, పతాకం న్యూస్:** దేవరాపల్లి మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎస్సై వి. సత్యనారాయణ ప్రజలకు కొత్త క్రిమినల్ చట్టాలైన భారతీయ న్యాయ సన్హిత (BNS), భారతీయ న్యాయ సాక్ష్యం (BSA), భారతీయ న్యాయ ప్రవర్తన సన్హిత (BNSS) గురించి వివరించారు. ఈ మూడు చట్టాలు IPC/CRPC/IEA స్థానంలో వచ్చాయని ఎస్ఐ తెలిపారు. చట్టాలు మారినందున ప్రతి పౌరుడు వాటి పై కనీస అవగాహన కలిగి ఉండటం అత్యంత ముఖ్యం అని చెప్పారు. కొత్త చట్టాల అమలు పద్ధతి, మారిన నేర నిర్వచనాలు, శిక్షా విధానాలు, పోలీసింగ్‌లో వచ్చే మార్పులపై ప్రజలకు స్పష్టమైన అవగాహన అవసరమని సూచించారు. ప్రజల హక్కులు, బాధ్యతలు, పోలీసు వ్యవస్థతో సమన్వయం వంటి అంశాలపై కూడా ఎస్సై మార్గనిర్దేశం చేశారు. నూతన చట్టాలు పారదర్శకత, బాధ్యతాయుతమైన పోలీసింగ్, వేగవంతమైన న్యాయ ప్రక్రియ అమల్లో కీలకమవుతాయని పేర్కొన్నారు.

## సీఎం చంద్రబాబు ఆగ్రహం

చేశారు. 8 నెలల గర్భిణి మల్లేశ్వరికి కొన్ని మెడిసిన్లు పడవనీ, అలెర్జీ ఉందనీ, వీటితోపాటు హైపర్ టెన్షన్, డయాబెటిస్ కూడా ఉన్నాయని కేస్ షీట్‌లో నమోదు చేసి ఉన్నట్లు తెలుస్తుంది. వాటిని పరిగణనలోకి తీసుకోకుండా కాకినాడ ప్రభుత్వ జనరల్? ఆసుపత్రిలో నవంబర్ 20న మధ్యాహ్నం పీజీ విద్యార్థిని గర్భిణికి అలెర్జీ ఉన్న ఇంజెక్షన్‌ను ఇచ్చారు. దీనివల్ల పేషెంట్‌కు వెంటనే ఫిట్స్, అనంతరం కార్డియాక్ అరెస్ట్? అయ్యింది. ఈ క్రమంలో ఆమె రాత్రి 10 గంటల సమయంలో మరణించినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణా లోపం కూడా దీనికి కారణమని కారణమని తేలింది. ఇదిలా ఉండగా రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో 55 ఏళ్ల రోగికి అక్కడి వైద్య సిబ్బంది అక్టోబర్ 2025 నాటికి గడువు ముగిసిన మందులు నవంబర్ 8న ఇచ్చారు. వాటిని వాడిన రోగి మరింత అనారోగ్యం పాలయ్యారు. ఈ రెండు సంఘటనలు వైద్య సిబ్బంది నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయని పలువురు ధ్వజమెత్తుతున్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంబంధిత వైద్య సిబ్బందిపై పూర్తి స్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు.

# సత్యసాయి సేవలు చిరస్మరణీయం: రాష్ట్రపతి ముర్ము



**పుట్టపర్తి, పతాకం న్యూస్:** శ్రీ సత్యసాయి బాబా నిరంతరం బోధించిన సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ వంటి మార్గాలు అనుసరణీయమని, లోక కల్యాణం కోసమే ఆయన పాటుపడ్డారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. పుట్టపర్తిలో జరుగుతున్న సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుతో కలిసి ఆమె సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. అంతకుముందు విమానాశ్రయంలో రాష్ట్రపతికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, ఇతర అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. "సత్యసాయి జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం నా భాగ్యం. 'మానవ సేవే మాధవ సేవ' అని నమ్మిన మహానుభావుల్లో ఆయన అగ్రగణ్యులు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ జాతి నిర్మాణం కోసం విశేష కృషి చేస్తోంది. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశం కోసం పనిచేయాలి" అని పిలుపునిచ్చారు.

1969 నుంచే మహిళా సంక్షేమానికి బాబా ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "'లవ్ ఆల్.. సర్వ్ ఆల్' అనేదే బాబా సిద్ధాంతమని, ఆయన ప్రవచించిన పంచ సూత్రాలు పాటిస్తే ప్రపంచం శాంతితో వర్ధిల్లుతుందని అన్నారు. "సత్యసాయి బాబాతో నాకు మంచి అనుబంధం ఉంది. తాగునీటి ప్రాజెక్టుల కోసం అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టడానికైనా ఆయన సిద్ధపడ్డారు. ఆయన స్ఫూర్తితో భక్తులు పెద్ద ఎత్తున విరాళాలిచ్చి ఆ ప్రాజెక్టులను పూర్తి చేశారు" అని గుర్తుచేసుకున్నారు. సత్యసాయి ట్రస్ట్ 140 దేశాల్లో 2 వేలకు పైగా శాఖలతో, 7.50 లక్షల మంది వాలంటీర్లతో సేవలందించడం అద్భుతమని కొనియాడారు.

# రోడ్డుపై గోతులు కప్పండి

### మోకాళ్లపై సీపీఎం నిరసన



**రావికమతం, పతాకం న్యూస్:** రావికవితం మండల కొత్తకోట సెంటర్లో మోకాలుపై నిల్చని చేతులు జోడించి ప్రయాణికులు ప్రాణాలు కాపాడాలి, గొయ్యిలు కప్పాలని కోరుతూ శనివారం సిపిఎం ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించి మోకాలుపై నిలబడి వినూత్నంగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్కూల్ పిల్లలు, గర్భిణీ స్త్రీలు ప్రయాణికులు ఈ రోడ్డుపై ప్రయాణిస్తుంటారు నిరంతరం రోడ్డుపై ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవడం లేదని చెప్పారు. కాంటాక్ట్ కి బిల్లింగ్ చెల్లిస్తేనే రోడ్డు పనులు మొదలు పెడతామని అంటున్నారని తెలిపారు. చోడవరం లీగళ్ళ అథారిటీ వేసిన ఫిర్యాదు పై ఆర్ఎన్‌బి అధికారులు సమాధానం చెప్పారని అన్నారు. సాయంత్రం అయితే అనేకమంది ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే రోడ్డు గోయిలు కప్పి పూర్తిస్థాయి రోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు, గిరిజన సంఘం మండల అధ్యక్షులు సిహెచ్ శంకర్రావు, పి టి జి సంఘం అధ్యక్షులు పాంగి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలి కుటుంబానికి అండగా ఉంటాం : అనిత



**అనకాపల్లి, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం రాజానగరం గ్రామంలోని జడ్పీ హైస్కూల్లో భవన నిర్మాణ పనుల్లో జరిగిన ప్రమాదంలో వెల్లి జోష్న (47) ఉపాధ్యాయురాలు మరణించారు. ఉపాధ్యాయురాలు ప్రతిరోజు మాదిరిగానే శుక్రవారం విధులకు హాజరయ్యారు. తరగతి గదిలో విద్యార్థులకు బోధించి బయటకు వస్తుండగా పైనుండి ప్రమాదవశాత్తు చేతుల నుంచి కాంక్రీట్ మోస్తున్న గంబెల జారి ఉపాధ్యాయురాలి తల మీద పడిపోయి తీవ్రగాయాలయ్యాయి. సిబ్బంది ఆసుపత్రికి తీసుకెళ్లగా ఆసుపత్రిలో ఆమె మఅతి చెందారు. తుని పట్టణంలోని నివాసముంటున్న ఉపాధ్యాయురాలి తరపు కుటుంబ సభ్యులను హోం మంత్రి వంగలపూడి అనిత శనివారం పరామర్శించారు. టీచర్ మఅతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఉపాధ్యాయురాలికి ఇద్దరు పిల్లలు ఉండగా భర్త గతంలో మరణించడం జరిగిందని, అప్పుటి నుంచి కుటుంబ బాధ్యతనంతా జోష్ణ మోస్తున్నారని కుటుంబ సభ్యులు మంత్రి అనితకు వివరించి కన్నీరు పెట్టుకున్నారు. ఇప్పుడు ఆ పిల్లలిద్దరూ తల్లిదండ్రులు లేని వారుగా మిగిలిపోయారని కుటుంబ సభ్యులు బోరున విలపించారు. ఆ పరిస్థితిని చూసి మంత్రి అనిత చలించి పోయారు. ఈ సందర్భంగా విలేకరులతో మంత్రి అనిత మాట్లాడుతూ ఉపాధ్యాయురాలి మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఆమె కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రస్తుతం పిల్లలు ఉద్యోగానికి చిన్న వయసు కావడంతో, ఉద్యోగ అర్హత వయసు వచ్చిన తర్వాత ప్రభుత్వం ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యనమల రాజేష్, తుని మునిసిపాలిటీ చైర్మన్ నార్ల భావన సుందరి, తదితరులు పాల్గొన్నారు.

### ఆరు నెలల్లో రాజధాని రైతుల సమస్యలను

# పరిష్కరిస్తాం : త్రిసభ్య కమిటీ



**గుంటూరు, పతాకం న్యూస్:** రాజధాని రైతుల సమస్యలను ఆరు నెలల్లోగా పరిష్కరిస్తామని త్రీసభ్య కమిటీ హామీ ఇచ్చింది. స్వార్థం కోసం ఒకరిద్దరు చెప్పే మాటలు ఎవరూ నమ్మవద్దని కమిటీ సభ్యులు సూచించారు. ప్రతి రెండు వారాలకోసారి సమావేశమై రైతుల సమస్యలను పరిష్కరించేలా ముందుకెళతామని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ లతో కూడిన కమిటీ తెలిపింది. రైతుల సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నియమించిన కమిటీ రెండో సమావేశం అమరావతిలోని రాయపూడి వద్ద సిఆర్‌డిఏ భవనంలోని మున్సిపల్ శాఖ ప్రధాన కార్యాలయంలో శనివారం జరిగింది. ఈ నెల 10వ తేదీన జరిగిన మొదటి సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు పురోగతితోపాటు మరికొన్ని సమస్యలపై కమిటీలో కూలంకుషంగా చర్చించారు. ఈ సమావేశానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ, తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తో పాటు సి ఆర్ డి ఎ కమిషనర్ కన్నబాబు, అదనపు కమిషనర్ భార్గవ్ తేజ, ఇతర అధికారులు, కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు పాల్గన్నారు. ఈ సమావేశం అనంతరం కమిటీ సభ్యులు మీడియాతో మాట్లాడారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ విధానాలతో రైతులు రోడ్లపైకి వచ్చి పోరాటాలు చేసారని గుర్తు చేశారు. రైతుల పోరాటాలు, త్యాగాలు ఎవరూ మరిచిపోలేదన్నారు. రైతుల ప్లాట్లకు సంబంధించి ఇంకా కేవలం 700 ఎకరాలలో కొన్ని సమస్యలున్నాయన్నారు. ఇప్పటికే 98 శాతం ప్లాట్ల కేటాయింపు పూర్తయిపోయిందన్నారు. జరీబు, మెట్ట భూములకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసిన తర్వాత పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామకంతాల విషయంలో సి ఆర్ డి ఎ నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని చెప్పారు. గ్రామ కంతాలకు సంబంధించి 370 మంది రైతులకు ఇబ్బంది ఉందన్నారు. మరోవైపు లంక అసైన్డ్ భూములకు సంబంధించి ప్రస్తుతం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో ఈకేసు పెండింగ్ లో ఉందని మంత్రి అన్నారు. ఫిబ్రవరిలో తీర్పు వచ్చే అవకాశం ఉందని, లంక భూముల్లో ఎలాంటి అభివఅద్ధి చేయడానికి వీలులేదనప్పటికీ రైతులకు న్యాయం చేసే ఉద్దేశంతో ఉన్నామన్నారు. దీంతో పాటు అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ అంశంపై కేబినెట్ సబ్ కమిటీ తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. 90 రోజుల్లోగా ఈ సమస్యను పరిష్కరిస్తామని స్పష్టం చేసారు. జనవరి నుంచి 25 గ్రామాల్లో రోడ్లు,డ్రైనేజిలు, వీధి దీపాలు వంటి మౌళిక వసతుల కల్పన పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అమరావతిలో రైతులకు సంబంధించి అన్ని సమస్యలు 6 నెలల్లో పరిష్కరిస్తామని మంత్రి నారాయణ తెలిపారు. రాజధానిలో ప్రతి రైతుకూ న్యాయం చేస్తామని స్పష్టం చేసారు. రైతులకు కేటాయించిన రిటర్నబుల్ ప్లాట్లకు సంబంధించి రిజిస్ట్రేషన్లు వేగంగా జరుగుతున్నాయన్నారు. మరోవైపు భూములిచ్చిన రైతుల్లో ఇంకా కేవలం 719 మందికి మాత్రమే ప్లాట్లు కేటాయించాల్సి ఉందని తెలిపారు. స్వార్థం కోసం ఒకరిద్దరు చెప్పే మాటలను ఎవరూ నమ్మవద్దని మంత్రి కోరారు. రైతుల ప్లాట్లలో హద్దు రాళ్లు వేయాలని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ సూచించారు. గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనకు డీపీఆర్ సిద్దం చేస్తున్నారని, డిసెంబర్ నెలాఖరు నుంచి మౌళిక వసతుల పనులు ప్రారంభిస్తామని చెప్పారు.

# అభ్యసన ఫలితాలపై దృష్టి సారించాలి

**నక్కపల్లి, పతాకం న్యూస్:** ఉపాధ్యాయులు అందరూ అభ్యసన ఫలితాలను విద్యార్థులనుండి రాబట్టేలా అకర్షణీయమైన బోధన చేయాలని స్థానిక మండల విద్యాశాఖాధికారి 1 కే.నరేష్ అన్నారు. శనివారం స్థానిక హైస్కూల్ లో పాఠశాల సహాయకుల ఒకరోజు స్కూల్ కాంప్లెక్స్ సమావేశమునకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో అందరూ విద్యార్థులతో పాటు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డిసెంబర్ 5 నుండి 100 రోజుల ప్రణాళికలు అమలు అవుతున్నాయి అన్నారు. వీటిపై ఈ సమావేశంలో ఉపాధ్యాయులు చర్చించి మెరుగైన ఫలితాలు తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. పాఠ్యాంశాలను ఆసక్తికరంగా బోధించడానికి ఎలాంటి బోధన వ్యూహాలు అవలంబించాలో ఈ సమావేశంలో చర్చించాలన్నారు. పరీక్షా సంస్కరణలో వచ్చిన మార్పులను తెలుసుకోవాలన్నారు. విద్యాశక్తి కార్యక్రమం పాఠశాలలో సమర్థవంతంగా నిర్వహించాలన్నారు గత రెండు పర్యాయములుగా నిర్వహించిన నిర్మాణాత్మక పరీక్షలో సంగ్రహణాత్మక పరీక్షలలో వచ్చిన మార్కులను విశ్లేషణ చేసి వెనుకబడిన విద్యార్థుల కు అదనపు తరగతులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 ఆర్ నాగన్న దొర హై స్కూల్ హెచ్ఎం పి విజయ, వేమగిరినూకరాజు ఎస్ జయ శ్రీ, శ్రీలక్ష్మి చిన్నతల్లి, వరలక్ష్మి, బషీర్ ఖాన్ తదితరులు తోపాటు రిసోర్స్ పర్సన్ లు ఎన్ వి ఎస్ ఆచార్యులు ,టి.వి.రమణ ప్రియదర్శిని, వైవి రమణ, సి హెచ్ రమేష్, ఏసు దేవుడు, తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల మృతదేహాలకు పోస్టుమార్టం



**అల్లూరి జిల్లా, పతాకం న్యూస్:** మారేడుమిల్లి ఏజెన్సీలో జరిగిన ఎన్‌కౌంటర్లలో మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలకు రంపచోడవరం ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది. జ్యోతి, మల్ల అలియాస్ మల్లాలు, లోకేష్ అలియాస్ గణేష్ మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించారు. దీంతో, ఇప్పటి వరకూ ఏడుగురి మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించినట్టయింది. ఇంకా ఆరుగురి మావోయిస్టుల మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించాల్సి ఉంది. ఈ ప్రక్రియ నెమ్మదిగా కొనసాగుతుండటంతో మృతుల కుటుంబీకులకు పడిగాపులు తప్పడం లేదు. ఎన్‌కౌంటర్లు జరిగి రోజులు గడుస్తున్నా నేటికీ మృతదేహాలకు శవ పంచనామా నిర్వహించకుండా జాప్యం ప్రదర్శిస్తున్నారని, మృతదేహాలు పాడైతే తమ వారిని కడచూపు చూసేందుకూ వీలుండదని మృతుల కుటుంబీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా, బీజాపూర్ ప్రాంతాల నుంచి వచ్చామని, అక్కడకు వెళ్లాలంటే సుమారు 10 నుండి 15 గంటల సమయం పడుతుందని, ఈ దృష్ట్యా పోస్టుమార్టం త్వరగా చేయాలని కోరుతున్నారు. రంపచోడవరం ఆస్పత్రి వద్ద పెద్ద ఎత్తున పోలీసు బలగాలు మోహరించాయి.

# లేబర్ కోడ్స్ అమలు తక్షణమే ఉపసంహరించాలి




**విశాఖపట్నం, పతాకం న్యూస్:** బీహార్ ఎన్నికలు ముగియగానే కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ను అమలు చేయడానికి పూనుకోవడాన్ని సీఐటీయూ విశాఖపట్నం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తూ జగదాంబ జంక్షన్ లో ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కె ఎం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆర్ కె ఎస్ వి కుమార్, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ కన్వీనర్ పి మణి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్మికులకు ద్రోహం చేసే విధంగా కార్మిక చట్టాలను యజమానులకు అనుకూలంగా మార్చడం దుర్మార్గమన్నారు. ప్రస్తుతం కార్మిక చట్టాలు ఉన్నప్పటికీ కార్మికులు తీవ్ర దోపిడీ కి గురవుతున్నరన్నారు. ఇప్పుడే లేబర్ కోడ్స్ అమలు జరిగితే పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. ఫిక్సిడ్ టెర్మ్ విధానం వస్తే చాలా ప్రమాదమని, పెట్టుబడిదారులు లాభాలు కోసం కార్మికులను బలిదానాలు చేయడం కోసమే ఈ లేబర్ కోడ్స్ అమలు అని తెలిపారు. తక్షణమే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# కొత్తగా జాబ్ కార్డ్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలి: ఆశాజ్యోతి



**అనకాపల్లి, పతాకం న్యూస్:** కొత్తగా జాబ్ కార్డ్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని అనకాపల్లి ఎంపీడీఓ పి. ఆశాజ్యోతి తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు శనివారం తుమ్మపాల గ్రామ పంచాయితీ లో అలాగే మండలంలో 32 గ్రామపంచాయతీలో ఎంపీడీఓ పి. ఆశాజ్యోతి ఆధ్వర్యంలో మెగా గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఆశాజ్యోతి మాట్లాడుతూ గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకంలో ఇంకా ఎవరికైనా కొత్తగా జాబ్ కార్డ్స్ అవసరం ఉంటే వాళ్ళ అందరి దగ్గర దరఖాస్తుల స్వీకరించడం, కొత్తగా ఎవరికైనా జతపరచడం, జాబ్ కార్డ్స్ అవసరమనుకుంటే వాళ్ళ దగ్గర దరఖాస్తు స్వీకరించడం, కొత్తగా పనికి ఎవరైనా రావాలనుకున్న వాళ్ళ దగ్గర పనికి డిమాండ్ తీసుకొని వాళ్లందరికీ పని కల్పించడం లక్ష్యంగా గ్రామసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ గ్రామసభలో భాగంగా మండల మొత్తం మీద168 కుటుంబాలు కొత్తగా జాబ్ కార్డులు దరఖాస్తు ఇవ్వడం జరిగింది. ఈ జాబ్ కార్డును రెండు రోజుల్లోని పరిశీలించి కొత్త జాబ్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలియజేసారు. ఈ కార్యాక్రమం లో సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు, ఏఓ రాము, ఏపీ ఓ సుప్రియ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# భూవివాదంపై తహసిల్దార్ తిరుమల బాబు విచారణ



**అనకాపల్లి, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా కోటఉరట్లలో పీజీఆర్ఎస్లో భూవివాదంపై వచ్చిన ఫిర్యాదుపై తహసిల్దార్ తిరుమలబాబు ఆధ్వర్యంలో ఎంపీడీవో చంద్రశేఖర్, ఎస్సై రమేష్ విచారణ నిర్వహించారు. ఇరు పార్టీలను పిలిపించి వాదనలను విన్నారు. దీనిపై క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలని తహశీల్దార్ తెలిపారు. 4 అర్జీలు విచారించాల్సి ఉండగా ఒక అర్జీకి సంబంధించిన వారు మాత్రమే హాజరైనట్లు తహసీల్దారు తెలిపారు.

## పోలవరంలో కేంద్ర బృందం పర్యటన



**పోలవరం, పతాకం న్యూస్:** పోలవరం ప్రాజెక్ట్‌ను కేంద్ర జలసంఘం ప్రతినిధులు పరిశీలించారు. ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర జల సంఘం డిజైన్లు, పరిశోధనా విభాగం ఎక్స్‌అఫిషియో సభ్యుడు ఆదిత్య శర్మ, కేంద్ర జలసంఘం చీఫ్ ఇంజనీర్ ఎస్ఎస్ భక్షితోపాటు పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ సభ్య కార్యదర్శి ఎం రఘురామ్ ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్ట్‌లోని పనులను, స్పిల్‌వేను వారు పరిశీలించారు. జలవనరుల శాఖ ఇఎన్‌సి కె నరసింహమూర్తి, పోలవరం ఎస్ఇ కె రామచంద్రరావు, క్వాలిటీ కంట్రోల్ విభాగం సిఇ కె శేషుబాబు, డిఇలు కె బాలకృష్ణ, డి శ్రీనివాస్, ప్రేమ్‌చంద్, ఎంఇఐఎల్ జిఎం ఎ గంగాధర్, డిజిఎం మురళీ ప్రాజెక్ట్ వ్యూ పాయింట్ నుంచి మొత్తం పనుల వివరాలను కేంద్ర బృందానికి వివరించారు. స్పిల్‌వే గేట్లు, గేట్లను ఆపరేట్ చేసే సిలిండర్లు, పవర్ పాక్స్ మొదలైన వాటి పనితీరు గురించి వారు తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ అప్‌స్ట్రీమ్ కాఫర్‌డ్యామ్, గ్యాప్1, డయాఫ్రమ్ వాల్, జల విద్యుత్ కేంద్రం పనులను పరిశీలించారు.

## నాగార్జున సాగర్ కుడి కాలువకు గండి



**పల్నాడు జిల్లా, పతాకం న్యూస్:** పల్నాడు జిల్లా కారంపూడి మండలం వినుకొండ రోడ్డులోని నాగార్జున సాగర్ సాగర్ కుడి కాలవకు అర్ధరాత్రి గండిపడింది. గుర్తు తెలియని వ్యక్తులు కాలువకు గండికొట్టారని అధికారులు భావిస్తున్నారు. ఎస్కేప్ ఛానల్ వద్ద కాలువ కట్టకు గండిపడడంతో నాగులేటి ప్రవాహం పెరిగి ఒక్కసారిగా 20 గ్రామాల ప్రజలు ఆందోళన చెందారు. ఈ వాగుకు ఆనుకుని వీరుల తిరునాళ్ల నేసథ్యంలో వ్యాపారులు కాలువకు సమీపంలో దుకాణాలు ఏర్పాటు చేశారు. అందులోని మూడు దుకాణాలు లోతట్టు ప్రాంతంలో ఉండడంతో వాటిలోకి నీరు చేరింది. వాగు ఉధృతి పెరగడంతో ప్రజలు స్థానిక నాయకుల ద్వారా అధికారులకు సమాచారమిచ్చారు. సాగర్ అధికారులు వెంటనే యంత్రాల సాయంతో గండిని పూడ్చే పనులు ప్రారంభించారు. ట్రాక్టర్ల ద్వారా మట్టిని తెచ్చి తెల్లవార్లూ పనులు చేశారు. బుగ్గవాగులో వరద ప్రవాహం ఎక్కువగా ఉండడంతో సాగర్ జలాశయం నుంచి నీటి విడుదల పరిమాణం తగ్గించారు. అర్ధరాత్రి సమయంలో గండి పూడ్చడానికి టిప్పర్లు, పెద్ద క్రేన్లు అవసరం కావడంతో స్థానిక శ్రీ చక్ర సిమెంట్స్ వారిని సంప్రదించగా, వారు వెంటనే స్పందించి రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులకు అందించారు. గండి పూడ్చేందుకు సిమెంట్ ఫ్యాక్టరీ సిబ్బంది సహకరించారు. సకాలంలో గండిని పూడ్చాలని మంత్రులు గొట్టిపాటి రవి, నిమ్మల రామానాయుడు అధికారులను అప్రమత్తం చేశారు. సకాలంలో గండిని పూడ్చడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## భర్త మరణాన్ని తాళలేక వృద్ధురాలు ఆత్మహత్యాయత్నం



**ఏలూరు, పతాకం న్యూస్:** భర్త మరణాన్ని తాళలేక వృద్ధురాలు బలవన్మరణానికి పాల్పడేందుకు తమ్మిలేరులో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఏలూరు పవర్ పేట కంకణాల వారి వీధికి చెందిన పూడి.నారాయణమ్మ భర్త ఎర్రయ్య శనివారం అనారోగ్య కారణాలతో మఅతి చెందాడు. భర్త మరణాన్ని భరించలేని ఆమె ఈరోజు మధ్యాహ్నం ఏలూరు తంగళ్ళమూడి వంతెన పైనుండి తమ్మిలేరులోకి దూకి ఆత్మహత్యాయత్నం చేసింది. గమనించిన స్థానికులు వెంటనే ఆమెను గమనించి రక్షించారు. చికిత్స నిమిత్తం ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

## మాక్ అసెంబ్లీకి వేములపూడి మోడల్ స్కూలు విద్యార్థిని ఎంపిక



**నర్సీపట్నం, పతాకం న్యూస్:** నర్సీపట్నం మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థిని యు.శ్రేస్త గీతికా (9వ తరగతి, వేములపూడి మోడల్ స్కూల్) ఈ నెల 26న రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమరావతి అసెంబ్లీ ఆవరణలో జరగనున్న మాక్ అసెంబ్లీ సెషన్‌కు ఎంపికైంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పలు జిల్లాల నుండి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి ఈ ప్రత్యేక కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థుల్లో చర్చా సామర్థ్యం, నాయకత్వ నైపుణ్యాలు, ప్రజా వ్యవస్థలపై అవగాహన పెంపుకు నిర్వహించే ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం లభించడం గీతికకు విశేష గౌరవంగా నిలిచింది. నర్సీపట్నం మోడల్ స్కూల్ నుంచి విద్యార్థిని ఎంపిక కావడంతో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్నేహితులు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# నాలుగు లేబర్ కోడ్‌లతో కార్మికులకు తీవ్ర అన్యాయం




**రాజవొమ్మంగి, పతాకం న్యూస్ :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్లను అమలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో శనివారం స్థానిక అల్లూరి జంక్షన్ వద్ద కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. లేబర్ కోడ్లు పై రంపచోడవరం సిఐటియూ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని సిఐటియు జిల్లా నాయకులు పి. రామరాజు, టి. శ్రీను అన్నారు.లేబర్ కోడ్లను అమలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా పెద్దయెత్తున నిరసనలు తెలియజేయాలని అమలు చేసిన ఉత్తర్వులను దగ్ధం చేసి నిరసనలు తెలపాలని సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాజవొమ్మంగి లో నిరసన, అమలు చేసిన ఉత్తర్వుల కాపీలను దగ్ధం చేసే కార్యక్రమం చేపట్టడం జరిగిందదన్నారు.ఈ సందర్భంగా సిఐటియు నేతలు రామరాజు, శ్రీను, వెంకటలక్ష్మి,తదితరులు మాట్లాడుతూ.కార్పొరేట్ శక్తులను కాపాడటానికి మాత్రమే బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని మరోసారి తేటతెల్లమైందన్నారు. ఈనెల 26న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమాల్లో కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి, ఆశ, వివోఏ, భవన నిర్మాణం, పంచాయతీ తదితర రంగాల కార్మికులు సిహెచ్ కుమారి, వై రాజ్యలక్ష్మి, సూర్య కుమారి, రత్నం, సత్యవతి, రాజేశ్వరి, రమణి, లక్ష్మి, గెడ్డమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే జోన్‌కు ఇంకా రెడ్ సిగ్నలే...

### గెజిట్ విడుదలలో తాత్సారం




**విశాఖపట్నం, పతాకం న్యూస్:** 'తాంబూలాలు ఇచ్చాం...తన్నుకు చావండి' అన్నట్టుగా ఉంది విశాఖపట్నంలో దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిస్థితి. జోన్‌కు అతి ముఖ్యమైన గెజిట్‌ను విడుదల చేయకపోవడం వల్ల ఏ అధికారీ ఏ పని చేయలేకపోతున్నారు. ఆ గెజిట్ విడుదలైతేనే 'జోన్ ఆపరేషన్' ప్రారంభమవుతుంది. అది ఇవ్వకపోవడం వల్ల విశాఖపట్నం ఇప్పటికీ తూర్పు కోస్తా రైల్వే జోన్ పరిధిలోనే ఉంది. విశాఖపట్నం డివిజనల్ మేనేజర్ ఆ జోన్ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారమే నడుడుకుంటున్నారు. దక్షిణ కోస్తా జోన్‌కు జనరల్ మేనేజర్‌గా సందీప్ మాదుర్‌ను జూన్ మొదటి వారంలో నియమించారు. ఆయన వచ్చి ఐదు నెలలైంది. ప్రత్యేకమైన రైలులో జోన్ మొత్తం తిరుగుతూ వివిధ పనులు పర్యవేక్షించాల్సిన ఆయన డీఆర్‌ఎం కార్యాలయంలోని చిన్న గదిలో కూర్చుంటున్నారు. జోన్ కార్యాలయం కోసం ముడసర్లోవలో రూ.172 కోట్లతో పనులు ప్రారంభించారు. అక్కడ చకచకా పనులు జరుగుతున్నాయి. దీనిని పూర్తి చేయడానికి 28 నెలల గడువు ఇచ్చారు. అంతవరకు కొత్త జోన్ అధికారులు కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి వీఎంఆర్‌డీఏ సిరిపురం జంక్షన్‌లో నిర్మించిన 'డెక్'లో ఆరు, ఏడు అంతస్థులను అద్దెకు తీసుకున్నారు. అక్కడ ఫర్నీచర్ వర్కులన్నీ పూర్తయిపోయాయి. సుమారు అర డజను మంది అధికారుల నియామకం కూడా జరిగింది. ఓఎస్‌డీ, సీఏఓ తదితరులు జోనల్ కార్యాలయం పనులు పర్యవేక్షిస్తున్నారు. మిగిలినవారు పని చేయాలంటే...తూర్పు కోస్తా జోన్ నుంచి దక్షిణ కోస్తాను విడదీయాలి. దీనికి గెజిట్ నోటిఫికేషన్ అవసరం. అది రానంత వరకూ తూర్పు కోస్తా పెత్తనమే ఉంటుంది. ప్రస్తుతం అదే నడుస్తోంది. కొత్త జీఎం సందీప్ మాధుర్ మాట ఎవరూ వినడానికి లేదు. ఆదేశాలు పాటించాల్సిన బాధ్యతా లేదు. దక్షిణ కోస్తా జోన్ గెజిట్ నోటిఫికేషన్ కోసం విశాఖ ఎంపీ శ్రీభరత్ ఢిల్లీ వెళ్లి రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి మాట్లాడారు. గెజిట్ విడుదల చేస్తామన్నారు. ఆగస్టు 15న వస్తుందని భావించారు. రాలేదు. ఆ తరువాత విజయదశమికి ఇస్తారని అనుకున్నారు. అదీ దాటిపోయింది. నవంబరులో వచ్చే అవకాశం ఉందన్నారు. అదీ లేదు. ఇప్పుడు జనవరి 2026 అంటున్నారు. రైల్వే యూనియన్ నాయకులు చలసాని గాంధీ మాట్లాడుతూ దక్షిణ కోస్తా జోన్‌కు గెజిట్ విడుదల కోసం ఢిల్లీలో డిమాండ్ చేయాలని ఉత్తరాంధ్రాకు చెందిన ఎంపీలందరినీ కలిశాము. అనకాపల్లి ఎంపీ, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేశ్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, అరకు ఎంపీ తనూజరాణి, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలిశాము. ఫలితం లేదు. తూర్పు కోస్తా రైల్వే అధికారులకు విశాఖను వదులుకోవడం ఇష్టం లేదు. అందుకే ఈ తాత్సారం. గెజిట్ రాకుండా జోన్ ఆపరేషన్ అసాధ్యం. దీనికి సీఎం చంద్రబాబునాయుడే చొరవ తీసుకోవాలి. ఈసారి ఢిల్లీ వెళ్లినప్పుడు దీనిపై గట్టిగా అడగాలి. అప్పుడే సాధ్యమవుతుందన్నారు.

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలంటూ నర్సీపట్నంలో సిఐటియు నిరసన




**నర్సీపట్నం, పతాకం న్యూస్:** నర్సీపట్నం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శనివారం పాత మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ, కేంద్ర బిజెపి ప్రభుత్వం విడుదల చేసిన లేబర్ కోడ్స్ కార్మికులకు వ్యతిరేకమని తీవ్ర విమర్శలు గుప్పించారు. బీహార్ ఎన్నికల అనంతరం కోడ్లను నోటిఫై చేయడం ద్వారా ప్రభుత్వ ఉద్దేశాలు మరోసారి బయటపడ్డాయని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేస్తూ, యాజమాన్యాలు-కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందని ఆరోపించారు. లేబర్ కోడ్స్ రద్దు కోసం భవిష్యత్ పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ నాయకులు ఈరెల్లి చిరంజీవి, మున్సిపల్ యూనియన్ నాయకులు రమణ, కోటి తదితరులు పాల్గొన్నారు.

## కార్గో ఎయిర్‌పోర్టు వద్దు




**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** కార్గో ఎయిర్‌పోర్టు ప్రతిపాదనను రద్దు చేయాలని కార్గో ఎయిర్‌పోర్టు వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షులు కొమర వాసు డిమాండ్ చేశారు. ఈ నెల 18న పలాస ఆర్‌డిఒ కార్యాలయం వద్ద మహా ధర్నాపై నిర్బంధాన్ని నిరసిస్తూ పోరాట కమిటీ పిలుపు మేరకు మందస మండలం రాంపురం గ్రామస్తులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21 నుంచి 26వ తేదీ వరకు కార్గో ఎయిర్‌పోర్టు ప్రభావిత గ్రామాల్లో నల్ల బ్యాడ్జీలతో నిరసనలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బాధిత రైతులు మాట్లాడుతూ పోరాట కమిటీ నాయకుడు బత్తిని లక్ష్మణ్‌పై కొందరు అన్యాయంగా బైండోవర్ కేసు పెట్టించి సోషల్ మీడియా వేదికగా దుర్భాషలాడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత రైతులు చేస్తోన్న ప్రజా పోరాటంపై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మాకే ఎయిర్‌పోర్టులు వద్దని, మా భూములే మాకు కావాలని తేల్చిచెప్పారు. ప్రజాభిప్రాయానికి భిన్నంగా ప్రభుత్వం ముందుకెళ్తే పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్ పొట్టి ధర్మారావు, కార్గో ఎయిర్‌పోర్టు వ్యతిరేక కమిటీ ప్రధాన కార్యదర్శి జోగి అప్పారావు, వైఎస్‌ఆర్ ఉద్యాన యూనివర్సిటీ మాజీ బోర్డు సభ్యులు బత్తిని లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు జనసైనికులు సిద్ధం కావాలి



**నాతవరం, పతాకం న్యూస్:** నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో, స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన కార్యకర్తలు పూర్తిగా సమాయత్తం కావాలని నర్సీపట్నం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక ఎన్నికల్లో బాధ్యతల నిర్వర్తనలో చిత్తశుద్ధి అవసరమని సూచించారు. ప్రతి జనసైనికుడు పొత్తు ధర్మాన్ని పాటించాలని, గ్రామాల్లో విస్తృత పర్యటనలు నిర్వహించి ప్రజలతో మమేకం కావాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని, జనసేన అధ్యక్షుడు-ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు అందరూ ఏకమై పనిచేయాలని కోరారు. పార్టీ సూచించిన అభ్యర్థులను గెలిపించడం పవన్ కళ్యాణ్‌కు కానుకగా ఇస్తామని అన్నారు. పార్టీ అభ్యున్నతికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని, పార్టీకి నష్టం కలిగించే చర్యలను ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల జనసేన అధ్యక్షుడు వెలగల వెంకటరమణ, నాయకులు పైల వెంకటరమణ, మంగల భాస్కరరావు, పోలుపర్తి శ్రీనివాస్, బొడ్డు శేఖర్, రమణ, పర్ల లింగాలు, పొన్నం పోతురాజు, రెడ్డి నాయుడు, వర్రె నరసింహ, శివలంక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆడాకుల పంచాయితీలో స్కూల్ భవనాల శంకుస్థాపనలు



**కొయ్యూరు, పతాకం న్యూస్:** పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు మండల కార్యదర్శి తోట దొరబాబు ఆధ్వర్యంలో ఆడాకుల పంచాయితీలోని డి.కొత్తూరు,బి.కొత్తూరు గ్రామాల్లో నూతన పాఠశాల భవనాల శంకుస్థాపనలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కో-ఆపరేటివ్ చైర్మన్ సుమర్ల సాంబశివ, స్కూల్ కమిటీ చైర్మన్ బొడ్డు దాలిడు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి తోట దొరబాబు మాట్లాడుతూ ఎ.డబ్ల్యూ.ఇ.డి నిధుల ద్వారా ఒక్కో స్కూల్‌కి ?13 లక్షల 5 వేల రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు.అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 17 నెలల్లోనే పలు సంక్షేమ పథకాలను 'సూపర్ హిట్'గా ప్రజల్లో నిలపగలిగిందని పేర్కొన్నారు.స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం,ఎన్టీఆర్ భరోసా పెన్షన్,తల్లికి వందనం,మెగా డీఎస్సీ, అన్నదాత సుఖీభవ వంటి పథకాలు ప్రజలకు మేలు చేకూరుస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో కోఆపరేటివ్ డైరెక్టర్ కూనిశెట్టి జోగారావు,వార్డ్ మెంబర్ కుడుముల లక్ష్మణ్,యూనిట్ ఇన్‌చార్జి కూనిశెట్టి సత్తిబాబు,మాజీ సర్పంచ్ రాజబాబు,కూనిశెట్టి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## నిడమానూరు ఫ్లై ఓవర్‌పై కేంద్రం వెనక్కి.. డైలమాలో రూ.1000 కోట్ల ప్రాజెక్టు



**విజయవాడ, పతాకం న్యూస్:** విజయవాడ నగరానికి తలమానికంగా భావిస్తున్న డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ నిర్మాణానికి అడ్డంకులు ఎదురవుతున్నాయి. విజయవాడ మెట్రో రైలు, సాధారణ వాహనాల కోసం సంయుక్తంగా నిర్మించాలనుకున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వం పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. విజయవాడ వెస్ట్ బైపాస్ నిర్మాణం చివరి దశకు చేరుకోవడమే దీనికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. బైపాస్ పూర్తయితే జాతీయ రహదారిపై ట్రాఫిక్ భారం తగ్గుతుందని, కాబట్టి నిడమానూరు వద్ద ప్రత్యేకంగా ఫ్లై ఓవర్ అవసరం ఉండకపోవచ్చని కేంద్ర రోడ్డు, రవాణా మంత్రిత్వ శాఖ (మోర్త్) భావిస్తున్నట్టు సమాచారం. విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టులో భాగంగా గన్నవరం నుంచి పీఎన్‌బీఎస్ వరకు వెళ్లే కారిడార్-1 మార్గంలో, నిడమానూరు జంక్షన్ నుంచి మహానాడు జంక్షన్ వరకు ఎన్‌హెచ్-16పై నాలుగు వరుసల ఫ్లై ఓవర్‌కు కేంద్రం గతంలో అంగీకరించింది. అయితే, ఇదే మార్గంలో మెట్రో లైన్ కూడా రావాల్సి ఉండటంతో, సుమారు 4.5 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ నిర్మించాలని ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ (ఏపీఎంఆర్‌సీ) ప్రతిపాదించింది. దీనికి రూ.1,000 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసి కేంద్రానికి నివేదిక పంపింది. కింద వాహనాలు, పైన మెట్రో రైలు వెళ్లేలా ఈ నిర్మాణం ఉండనుంది. అయితే, వెస్ట్ బైపాస్ ఉన్నప్పటికీ నగరంలో అంతర్గత ట్రాఫిక్, ఆటోనగర్‌కు వెళ్లే వాహనాల రద్దీ దృష్ట్యా ఈ ఫ్లై ఓవర్ ఎంతో అవసరమని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం ఈ మార్గంలో ప్రయాణానికి అరగంటకు పైగా సమయం పడుతోంది. ప్రాజెక్టుపై నిర్ణయం తీసుకోవడంలో జరిగిన జాప్యం కూడా కేంద్రం పునరాలోచనకు ఒక కారణమైంది. ఈ కీలక సమయంలో ప్రజాప్రతినిధులు చొరవ చూపి కేంద్రంపై ఒత్తిడి తీసుకురాకపోతే, విజయవాడ ఒక భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టును కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ప్రతిపాదనపై మోర్త్ ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు.

## ఏపీ సీఎస్ విజయానంద్ సర్వీసు 3 నెలలు పొడిగింపు



**అమరావతి, పతాకం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.విజయానంద్ సర్వీసును పొడిగించేందుకు సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఈ నెలాఖరుతో ముగియనున్న సీఎస్ కే.విజయానంద్ సర్వీసును మరో 3 నెలల పాటు పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 3 నెలల సర్వీసు పొడిగింపుతో వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు విజయానంద్ సీఎస్‌గా కొనసాగనున్నారు. 3 నెలల తర్వాత స్పెషల్ చీఫ్ సెక్రటరీ జీ.సాయి ప్రసాద్‌కు సీఎస్‌గా సీఎం అవకాశం కల్పించనున్నారు. 2026 మే నెలతో సాయి ప్రసాద్ పదవీ కాలం ముగియనుంది. ఆ తర్వాత కూడా సీఎస్‌గా సాయి ప్రసాద్‌ను రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించనుంది. ఈ మేరకు ఇద్దరు అధికారులకు ప్రభుత్వ పెద్దల నుంచి సమాచారం అందినట్టు తెలుస్తోంది. 1992 బ్యాచ్ సీనియర్ ఐఏఎస్ అధికారి విజయానంద్ ఏపీ సీఎస్?గా 2024 డిసెంబర్ 31వ తేదీన బాధ్యతలు స్వీకరించారు. సచివాలయం మొదటి బ్లాక్?లో ప్రత్యేక పూజల అనంతరం సీఎస్?గా బాధ్యతలు స్వీకరించారు. తిరుమల తిరుపతి దేవస్థానం, విజయవాడ దుర్గామల్లేశ్వర స్వామి ఆలయ పండితుల వేదాశీర్వచనాల మధ్య విజయానంద్ బాధ్యతలు చేపట్టారు. విజయానంద్‌కు ముందు సీఎస్‌గా నీరబ్ కుమార్ ప్రసాద్ విధులు నిర్వహించారు. 2024 డిసెంబర్ 31వ తేదీన నీరబ్ కుమార్ ఉద్యోగ విరమణ చేయగా విజయానంద్ బాధ్యతలు స్వీకరించారు.

## ఎర్ర చందనం రక్షణ, పరిరక్షణకు ఎన్‌బిఎ రూ.39.84 కోట్లు విడుదల



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** ఎర్ర చందనం రక్షణ, పరిరక్షణ కోసం రాష్ట్రానికి నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ (ఎన్‌బిఎ) రూ.39.84 కోట్లు విడుదల చేసింది. ఈ మేరకు పర్యావరణం, అటవీ మంత్రిత్వశాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. దేశ జీవవైవిధ్య పరిరక్షణ ప్రయత్నాలకు పెద్ద ప్రోత్సాహకంగా రాష్ట్ర అటవీశాఖకు రూ.38.36 కోట్లు, ఎర్ర చందనం పరిరక్షణ, సంరక్షణకు రాష్ట్ర జీవవైవిధ్య బోర్డుకు రూ.1.48 కోట్లు విడుదల చేసింది. తూర్పు కనుమలలో ఉన్న అనంతపురం, చిత్తూరు, వైఎస్ఆర్ కడప, ప్రకాశం, కర్నూలు జిల్లాల్లో ఎర్రచందనం సహజంగా పెరుగుతుంది. రాష్ట్ర అటవీశాఖ వేలం వేసిన లేదా స్వాధీనం చేసుకున్న ఎర్ర చందనం ప్రయోజన-భాగస్వామ్య మొత్తంగా నియంత్రిత యాక్సెస్‌తో రూ.87.68 కోట్లు వచ్చింది. ఇప్పటి వరకూ ఎర్రచందనం పరిరక్షణ, సంరక్షణ, పరిశోధన కోసం ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఒడిశా అటవీ శాఖలకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య బోర్డుకు రూ.49 కోట్లకు పైగా ఎన్‌బిఎ విడుదల చేసింది. అదనంగా రాష్ట్రంలోని 198 మంది రైతులకు రూ.3 కోట్లు, తమిళనాడులోని 18 మంది రైతులకు రూ.55 లక్షలు ఇచ్చింది. ఎన్‌బిఎ ఆంధ్రప్రదేశ్ బయోడైవర్సిటీ బోర్డు ఆధ్వర్యాన రూ.2 కోట్ల వ్యయంతో లక్ష ఎర్రచందనం మొక్కలను పెంచాలని నిర్ణయించింది. ఈ మొక్కలను తరువాత రైతులకు సరఫరా చేస్తారు. ఇది ట్రీస్ అవుట్‌సైడ్ ఫారెస్ట్స్ (టిఆఫ్‌ఎఫ్) కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తుంది.

# అమల్లోకి వచ్చిన 4 లేబర్ కోడ్స్

## మహిళలకు సమానవేతనాలు.. గిగ్ వర్కర్స్‌కు భద్రత కల్పన




**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** ఉద్యోగుల సంక్షేమం, భద్రతే లక్ష్యంగా రూపొందించిన నాలుగు కార్మిక కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. సంఘటిత కార్మికులతోపాటు అసంఘటిత కార్మికులైన గిగ్, ప్లాట్‌ఫాం వర్కర్లను సార్వత్రిక సామాజిక భద్రతా పరిధిలోకి తెచ్చింది. ఉద్యోగులందరికీ నియామక లేఖలను తప్పనిసరి చేసి పారదర్శకత, స్థిరమైన ఉపాధికి లిఖిత పూర్వక హామీ ఇచ్చేలా చేసింది. అన్ని రంగాల్లో కనీస వేతనాలు, లింగ బేధం లేకుండా వేతనాలు, సకాలంలో చెల్లింపుల వంటి అనేక ప్రయోజనాలు కార్మికులకు అందనున్నాయి.

29 పాత చట్టాలను ఏకీకృతం చేస్తూ రూపొందించిన నాలుగు కార్మిక స్మృతుల్ని మోదీ ప్రభుత్వం నోటిఫై చేసింది. పారిశ్రామిక సంబంధాల కోడ్-2020, సామాజిక భద్రతాకోడ్ -2020, పని భద్రత, ఆరోగ్యం, పనిపరిస్థితుల కోడ్-2020 నేటి నుంచే అమల్లోకి వచ్చాయి. ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, సమాన వేతనాలు, మహిళా సాధికారతతోపాటు, అసంఘటిత కార్మికులు ముఖ్యంగా గిగ్, ప్లాట్‌ఫామ్ కార్మికులకు రక్షణ కల్పించడంలో ఈ సంస్కరణలు మైలురాయిగా నిలవనున్నాయి. ఉద్యోగులందరికీ నియామక పత్రం తప్పనిసరి చేశారు. ఫలితంగా ఉద్యోగ భద్రత, పారదర్శకత, స్థిరమైన ఉపాధికి లిఖిత పూర్వక హామీ ఇచ్చినట్లైంది. గిగ్, ప్లాట్‌ఫామ్ కార్మికులు, ఉద్యోగులందరికీ పీఎఫ్, ఈఎస్ఐసీ, బీమా మొదలైన సామాజిక భద్రత కల్పించనుంది. ఫిక్స్‌డ్ టర్మ్ ఉద్యోగులు (ఎఫ్‌టీఈ)లకు సెలవులు, వైద్యం, సామాజిక భద్రత సహా పర్మినెంట్ కార్మికులకు సమానమైన అన్ని ప్రయోజనాలు అందుతాయి. ఎఫ్‌టీఈలు ఐదేళ్లకు బదులుగా కేవలం ఒక ఏడాది సర్వీస్ పూర్తైన తర్వాత గ్రాట్యుటీకి అర్హత సాధిస్తారు. కార్మికులందరికీ కనీస వేతనం చట్టబద్ధమైన హక్కుగా లభించింది. సకాలంలో వేతనాలు చెల్లించని యజమానులకు జరిమానా విధిస్తారు. ఐటీ ఉద్యోగులకు ఏడో తేదీలోపే వేతనం ఇవ్వాలి.

బీడీ, సిగరెట్లు, మైనింగ్ పరిశ్రమల్లో పనిచేసేవారికి 8 నుంచి 12 గంటల వరకు పనిచేసుకునే అవకాశం ఇచ్చారు. ఐతే వారానికి 48 గంటలకు మించకుండా ఉండాలి. 40 ఏళ్లు పైబడిన ఉద్యోగులందరికీ యాజమాన్యాలు ఉచిత వార్షిక వైద్య పరీక్షలు అందించడం తప్పనిసరి చేసింది. సమాన పనికి లింగ భేదం లేకుండా సమాన వేతనం ఇవ్వాలి. సాధారణ పని గంటలు దాటి పనిచేస్తే రెగ్యులర్ వేతనానికి రెట్టింపు చెల్లించాలి. రాత్రి షిఫ్టులతో పాటు అండర్‌గ్రౌండ్ మైనింగ్ వంటి అన్ని రకాల పనుల్లోనూ పనిచేయడానికి మహిళలకు వీలు కల్పించాలి. అందుకు అనుగుణంగా అవసరమైన భద్రతా చర్యలను యజమానులు చేపట్టాలి. గిగ్ వర్క్, ప్లాట్‌ఫామ్ వర్క్, అగ్రిగేటర్స్‌ను చట్టంలో తొలిసారిగా నిర్వచించారు. అగ్రిగేటర్లు అంటే ఉబర్, స్విగ్గీ వంటి సంస్థలు తమ వార్షిక టర్నోవర్‌లో 1 నుంచి 2 శాతం కార్మిక సామాజిక భద్రత నిధికి కేటాయించాలి. ఆధార్ ద్వారా సామాజిక భద్రత ప్రయోజనాలు రాష్ట్రాల మధ్య వలసలతో సంబంధం లేకుండా పూర్తిగా పోర్టబుల్‌గా ఉంటాయి. జర్నలిస్టులతో సహా డిజిటల్, ఆడియోవిజువల్ కార్మికులు ఎలక్ట్రానిక్ మీడియా, డబ్బింగ్ కళాకారులు, స్టంట్ ఆర్టిస్ట్‌లు పూర్తి ప్రయోజనాలను పొందేందుకు అర్హులు అవుతారు.

ప్రతి కార్మికుడికి గౌరవం అనేది మోదీ ప్రభుత్వ హామీ అని కేంద్ర కార్మికశాఖ మంత్రి మన్‌సుక్ మాండవీయ అన్నారు. ప్రమాదకర రంగాల్లోని కార్మికులకు 100 శాతం ఆరోగ్య భద్రత, అంతర్జాతీయ ప్రమాణాలతో కార్మికులకు సామాజిక న్యాయం దక్కుతుందని అన్నారు. ఈ కొత్త కార్మిక సంస్కరణలు స్వావలంబన భారత్ వైపుగా ఒక ముఖ్యమైన ముందడుగని, వికసిత భారత్ లక్ష్యానికి కొత్త ఊపునిస్తాయని మాండవీయ పేర్కొన్నారు.

కార్మిక స్మృతుల అమలుపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తంచేశారు. శ్రమేవ జయతే అని పోస్టు చేసిన ప్రధాని స్వాతంత్ర్యం తర్వాత తీసుకొచ్చిన అత్యంత సమగ్ర, ప్రగతిశీల కార్మిక సంస్కరణలు ఇవే అని వివరించారు. తాము తెచ్చిన సంస్కరణలు కార్మికులకు గొప్ప శక్తినిస్తుందన్న మోదీ కార్మికుల హక్కులను పరిరక్షించడం, దేశ ఆర్థికవృద్ధిని బలోపేతం చేసేలా భవిష్యత్ రకం పర్యావరణ వ్యవస్థను ఇవి నిర్మిస్తాయన్నారు.

# వివేకానందరెడ్డి హత్య కేసులో సీఐ శంకరయ్య డిస్మిస్



**అమరావతి, పతాకం న్యూస్:** మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు విషయంలో పోలీసుశాఖకు కళంకం తెచ్చేలా వ్యవహరించిన పులివెందుల పూర్వ సీఐ శంకరయ్యను విధుల నుంచి తొలగిస్తూ కర్నూలు రేంజి డీఐజీ కోయ ప్రవీణ్ నిర్ణయం తీసుకున్నారు. వివేకానందరెడ్డి హత్య జరిగిన విషయం తెలుసుకుని ఘటన స్థలానికి వెళ్లిన శంకరయ్య పోలీసు అధికారిగా చట్టపరంగా తన బాధ్యతలను నిర్వర్తించడంలో ఘోరంగా విఫలమయ్యారు. మృతదేహం పడి ఉన్న తీరును బట్టి అది హత్య అని స్పష్టంగా తెలిసినప్పటికీ ఆ విషయాన్ని బయటపెట్టలేదు. నాటి పోలీసు ఉన్నతాధికారులకు కూడా సరైన సమాచారం ఇవ్వకుండా తాత్సారం చేశారు. నిందితులు హత్య చేసిన విషయాన్ని కప్పిపుచ్చి దాన్ని గుండెపోటుగా చిత్రీకరించడానికి ప్రయత్నిస్తున్నా వాటిని ఆయన ఖండించలేదు. తన కళ్లెదురుగానే ఘటన స్థలంలో సాక్ష్యాలను ధ్వంసం చేయడానికి కొందరు ప్రయత్నిస్తున్నప్పటికీ వారిని శంకరయ్య నిలువరించలేదని ఉన్నతాధికారులు గుర్తించారు. హత్య జరిగినట్లు తెలిసినా సుమారు ఏడున్నర గంటలపాటు ఆయన మౌనం వహించినట్లు ఉన్నతాధికారుల విచారణలో తేలింది. దీంతో నాటి టీడీపీ ప్రభుత్వం ఆయన్ను సస్పెండ్ చేసింది. ఆ తర్వాత జరిగిన విచారణలో సీబీఐకి ఆయన రెండుసార్లు తన స్టేట్‌మెంట్లు ఇచ్చారు. హత్య జరిగిందని చెబితే రాష్ట్రంలో అల్లర్లు జరిగే అవకాశం ఉందన్న ఉద్దేశంతో అప్పట్లో తాను వాస్తవాలు చెప్పలేదని మొదటిసారి చెప్పిన స్టేట్‌మెంట్‌లో వివరించారు. హత్యోదంతానికి సంబంధించిన సమగ్ర సమాచారం దేవిరెడ్డి శంకర్‌రెడ్డి, కె.పరమేశ్వర్‌రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి తదితరులకు కచ్చితంగా తెలుసని రెండో స్టేట్‌మెంట్లో పేర్కొన్నారు. అవే వివరాలను తాను సీబీఐ న్యాయమూర్తి ముందు కూడా చెబుతానంటూ శంకరయ్య సీబీఐ అధికారులకు అండర్‌టేకింగ్ కూడా ఇచ్చారు. అనంతరం జరిగిన విచారణలో ఆయన అడ్డం తిరిగారు. మృతికి దారితీసిన కారణాన్ని వైద్యుడు నిర్ధారించకుండా ఆయన చనిపోయినట్లు ఏ విధంగా చెప్పగలనంటూ పోలీసు ఉన్నతాధికారులతో వాదించినట్లు సమాచారం. హత్య జరిగినట్లు తెలిసినా అల్లర్లు జరుగుతాయేమోనని భయపడ్డానని చెప్పి మొత్తం పోలీసుశాఖకే సీఐ శంకరయ్య కళంకం తెచ్చేలా మాట్లాడారని పోలీసు ఉన్నతాధికారులు తేల్చారు. అన్నింటికీ మించి సీబీఐకి రెండుసార్లు స్టేట్‌మెంట్లు ఇచ్చిన తర్వాత కాలంలో ఆయన కొన్ని అదృశ్య శక్తుల సహకారంతో తనపై ఉన్న సస్పెన్షన్‌ను రద్దు చేయించుకున్నట్లు తేల్చారు. సీబీఐ న్యాయస్థానానికి రావాల్సిన ఆయన ఆ రోజు న్యాయస్థానానికి రాకుండా డీజీపీ కార్యాలయానికి వెళ్లినట్లు పోలీసుల విచారణలో తేలింది. దీంతో ఆయన స్వలాభం కోసం వాస్తవాలు చెప్పకుండా నిందితులతో కుమ్మక్కయ్యారని స్పష్టంగా అర్థమవుతోందని పోలీసు ఉన్నతాధికారులు నిర్ధారణకు వచ్చారు. వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తులో సీఐ జె.శంకరయ్య సుమారు నాలుగున్నరేళ్లపాటు విచారణకు ఏ విధంగానూ సహకరించలేదని పోలీసులు ఉన్నతాధికారులు నిర్ధారించారు. నిందితులతో లోపాయికారీగా కుమ్మక్కై పోలీసు అధికారిగా ఆయన నిర్వర్తించాల్సిన విధులను, బాధ్యతలను నిర్వర్తించలేదని అధికారులు తేల్చారు. వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తులో పోలీసుశాఖకే కళంకం తెచ్చేలా ఆయన వ్యవహరించిన తీరుకు సంబంధించిన ఉదంతాలన్నింటితో సమగ్ర నివేదికను తయారు చేశారు. వాటి ఆధారంగా కర్నూలు రేంజి డీఐజీ కోయ ప్రవీణ్ కర్నూలు జిల్లాలోని వీఆర్‌లో ఉన్న సీఐ శంకరయ్యను విధుల నుంచి తొలగించారు. ఈ మేరకు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వులు ఇచ్చారు. కాగా, వివేకానందరెడ్డి హత్య కేసులో పలు ఆరోపణలు చేసి తన పరువుకు భంగం కలిగించారంటూ ఏకంగా సీఎం చంద్రబాబుకు సీఐ శంకరయ్య లీగల్ నోటీసు పంపించారు. 15రోజుల్లో బహిరంగ క్షమాపణ చెప్పటం లేదా వివరణ ఇవ్వకపోతే రూ.1.45 కోట్లకు పరువు నష్టం దావా వేస్తానని నోటీసులో శంకరయ్య పేర్కొన్న విషయం తెలిసిందే.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**పరవాడ, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట నియోజకవర్గం, నక్కపల్లి మండలం, నక్కపల్లి పంచాయతీలో శనివారం నాడు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మేరకు నియోజకవర్గం సమన్వయకర్త కంబాల జోగులు ఆదేశాలు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి కోటి సంతకాలు ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి, మాడుగుల, పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలికులు పైల శ్రీనివాసరావు హాజరై కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు శిరం నరసింహమూర్తి, జడ్పిటిసి గోసాల కాసులమ్మ, వైస్ ఎంపీపీలు విషం నానాజీ, వెలగా ఈశ్వరరావు, అయినంపూడి మణిరాజు, లోడగల చంద్రరావు, గొర్లి బాబురావు, సురకాసుల గోవింద్, ఎంపిటిసిలు గొర్లి గోవిందరావు, గంటా తిరుపతిరావు, బచ్చల రాజు, సర్పంచులు కర్రీ శ్రీను, గొర్లి నాగప్పల రాజు, తల్లా భార్గవ్, ఎర్రపిల్లి ముసలయ్య, గొర్లి నరసింహమూర్తి, వైసీపీ నాయకులు ఎంపిల్లి నాగేష్, అల్లుడ కొండబాబు, మైలపల్లి అప్పలరాజు, పీక్కి తాతలు, వైసిపి కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి నిద్రపోయినా, పగటిపూట అలసిపోతున్నారా?

## పగలు ఎక్కువగా నిద్ర వస్తోందా? బాడీలో ఏం జరుగుతుందో తెలుసా?



ఆలోచనలు సక్రమంగా సాగాలన్నా, ఆరోగ్యం ఇనుమడించాలన్నా నిద్ర చాలా కీలకం. రోజంతా పనుల్లో పడి అలసిపోయిన శరీరానికి రాత్రి నిద్ర కొత్త శక్తి అందేలా చేస్తుంది. అయితే, కొంత మంది రాత్రిపూట నిద్రపోయినప్పటికీ పగటిపూట అలసటగా ఉంటారు. నిద్ర ముంచుకొస్తున్నట్లుగా ఉంటారు. మరి, ఈ పరిస్థితి కారణాలేంటి? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? అన్నది ఇప్పుడు తెలుసుకుందాం. కొంత మంది రాత్రివేళ కావాల్సినంత నిద్రపోతారు. దాదాపు 9 నుంచి 11 గంటలు పడుకుంటారు. అయినప్పటికీ పగటి పూట నిద్రమత్తుగా ఉంటుంది. ఈ పరిస్థితి వల్ల ఉదయం మేల్కోవడానికి చాలా ఇబ్బంది పడుతుంటారు. లేచిన తర్వాత కూడా చాలా మత్తుగా ఉంటారు. ఇంకా.. గందరగోళంగా ఉంటారు. చురుకుగా ఉండరు. ఇలాంటి పరిస్థితులు ఎదుర్కొనేవారిలో కొన్ని సమస్యలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. వాటిలో ప్రధానమైన నాలుగు అంశాల గురించి వివరిస్తున్నారు. రాత్రిపూట పూర్తి విశ్రాంతి తీసుకున్నప్పటికీ మరుసటి రోజు అలసిపోయినట్లు అనిపించడానికి స్లీప్ అప్నియా కారణం కావచ్చంటున్నారు నిపుణులు. ఈ సమస్య ఉన్నవారికి నిద్రలో శ్వాస తీసుకోవడంలో ఆటంకాలు ఎదురవుతాయని చెబుతున్నారు. దానివల్ల కంటిన్యూగా గాఢనిద్రపోయే అవకాశం ఉండదని చెబుతున్నారు. మగత నిద్రపోతుంటారట. ఫలితంగా, పగటిపూట అలసటతో ఉన్నట్లు అనిపిస్తుందట. దీంతోపాటు నార్కోలెప్సీ, హైపర్సోమ్నియా వంటి నిద్ర రోగాలు కూడా పగటిపూట అలసటగా ఉండడానికి కారణమవుతాయని అధ్యయనం పేర్కొంది. పగటిపూట నిద్ర సమస్యకు పోషకాహార లోపం కూడా ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు. ఐరన్, విటమిన్ డి, విటమిన్ బి12 వంటి ముఖ్యమైన పోషకాలు లోపిస్తే దేహంలో శక్తి తగ్గిపోతుందంటున్నారు. ఐరన్ లోపం ఉంటే, రాత్రిపూట 8 గంటలకుపైగా నిద్రపోయినా కూడా పగటిపూట నిద్ర వస్తున్నట్లు అనిపిస్తుందట. ఇంకా అలసటగా అనిపిస్తుందట. అయితే, విటమిన్ డి, బి12 లోపాలు దేహంలో శక్తి ఉత్పత్తిని ప్రభావితం చేస్తాయని పేర్కొంటున్నారు. దీంతో రోజంతా నీరసంగా ఉంటారని చెబుతున్నారు. మానసిక ఒత్తిడి లేదా సమస్యలు కూడా శారీరక అలసటకు కారణమవుతాయంటున్నారు నిపుణులు. దీర్ఘకాలిక ఒత్తిడి వల్ల శరీరం ఎక్కువ శక్తి వినియోగించుకుంటుందని చెబుతున్నారు. దీంతో పడుకునేటప్పుడు కూడా మెదడుకు విశ్రాంతి ఉండదని అంటున్నారు. ఇలాంటి సమస్యలు ఎదుర్కొనేవారు ఒత్తిడిని అదుపులో ఉంచుకోవాలని సూచిస్తున్నారు. ఇందుకోసం ధ్యానం, యోగా, వాకింగ్, స్విమ్మింగ్ లాంటివి చేయాలని సూచిస్తున్నారు. పగటిపూట అలసటకు ఇతర ఆరోగ్య సమస్యలు కూడా కారణం కావచ్చని నిపుణులు చెబుతున్నారు. డై టైమ్‌లో నిద్ర రావడానికి థైరాయిడ్ సమస్య ఒక సంకేతం కావచ్చని అధ్యయనం పేర్కొంది. థైరాయిడ్ గ్రంథి సరిగా పనిచేయకపోవడం వల్ల శరీరం శక్తిని ఉపయోగించుకునే విధానం మందగిస్తుందని అంటున్నారు. అలాగే మధుమేహం, క్రానిక్ ఫెటీగ్ సిండ్రోమ్ (దీర్ఘకాలిక అలసట) వంటి అంతర్లీన వైద్య పరిస్థితులు కూడా అలసటకు కారణం కావచ్చని నిపుణులు చెబుతున్నారు. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు సరిగా నిర్వహించలేకపోతే కూడా శరీరం అలసటగా ఉన్నట్లు అనిపిస్తుందని వివరిస్తున్నారు. ఇలాంటి లక్షణాలు ఏవైనా కనిపిస్తే వైద్య నిపుణులను సంప్రదించాలని సూచిస్తున్నారు. ప్రతిరోజూ వేర్వేరు సమయాల్లో పడుకోవడం, మేల్కొనడం వల్ల సర్కాడియన్ రిథమ్ దెబ్బతింటుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే, రోజూ ఒకే సమయానికి పడుకోవటం, లేవటం చాలా ప్రధానం అంటున్నారు. ఒకవేళ రాత్రి ఆలస్యంగా పడుకున్నా కూడా ఉదయం రోజూవారీ సమయానికి లేవాలని సూచిస్తున్నారు. అలాగే, వారాంతాల్లో కూడా ప్రతిరోజూ ఒకే సమయంలో మేల్కొని నిద్రపోవడం అలవాటు చేసుకోవాలని అధ్యయనం పేర్కొంది. పడుకునే ముందు ఎక్కువ భోజనం చేయడం లేదా అధిక ద్రవాలు తీసుకోవడం వల్ల అసౌకర్యం కలుగుతుందంటున్నారు నిపుణులు. అలాగే, నిద్రకు అంతరాయం కలుగుతుందని చెబుతున్నారు. అందుకే, నిద్రకు ఉపక్రమించే కొన్ని గంటల ముందు భోజనం చేయడం, సాయంత్రం వేళల్లో తక్కువ ద్రవాలు తీసుకోవడం మంచిదని అధ్యయనం పేర్కొంది. అలాగే, సమతులాహారం కూడా తప్పకుండా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఆల్కహాల్, కెఫిన్ నిద్ర నాణ్యతను ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయంటున్నారు నిపుణులు. అందువల్ల నిద్రకు ఉపశమించే గంట ముందు మద్యం సేవించడం, మధ్యాహ్నం 3 గంటల తర్వాత కెఫిన్ తీసుకోవడం తగ్గించుకోవాలని సూచిస్తున్నారు. నిద్రపోయే గదిలో మసక చీకటి ఉండేలా చూసుకోవాలంటున్నారు నిపుణులు. నిద్రకు ఉపక్రమించటానికి ముందు నుంచే ఇంట్లో వెలుతురు తక్కువగా ఉండేలా చూసుకుంటే ఇంకా మంచిదని సలహా ఇస్తున్నారు. అలాగే, నిద్రపోయే సమయానికి గంట ముందు సెల్‌ఫోన్లు, టీవీలు, ల్యాప్‌టాప్ లాంటి వాటి జోలికి వెళ్లకుండా చూసుకోవాలని చెబుతున్నారు.

# ఈ చిట్కాలతో తెల్ల జుట్టు సమస్యకు చెక్..



నిండా ముప్పై ఏళ్లు నిండక ముందే తలంతా తెల్ల వెంట్రుకలతో కనిపించే వారు చాలా మంది ఉన్నారు. కొందరు ఈ సమస్య గురించి అంతక పట్టించుకోరు. మరికొందరు మాత్రం సీరియస్‌గా ఉంటారు. హెన్నా, హెయిర్ డై, మార్కెట్‌లో దొరికే వివిధ ప్రొడక్ట్స్ వాడి తెల్ల జుట్టు కాస్తా నల్లగా మార్చుకుంటున్నారు. ప్రతి ఒక్కరికి జుట్టు అంటే తెగ ఇష్టం. ఎందుకంటే... జుట్టు అందానికి తీసుకువస్తుంది. ఒత్తైన, మెరిసే, పొడవైన కేశాలు ఉండాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. అయితే, జుట్టు అందరికీ ఒకేలా ఉండకపోవచ్చు. జన్యులోపాలు, అనారోగ్యకర ఆహారపు అలవాట్లు, దుమ్ము కారణంగా తెల్లజుట్టు ఈ జనరేషన్‌లో సమస్యగా మారింది. తెల్లజుట్టుతో నలుగురిలోకి వెళ్లాలంటే కొందరు ఇబ్బంది పడుతున్నారు. నిండా ముప్పై ఏళ్లు నిండక ముందే తలంతా తెల్ల వెంట్రుకలతో కనిపించే వారు చాలా మంది ఉన్నారు. కొందరు ఈ సమస్య గురించి అంతక పట్టించుకోరు. మరికొందరు మాత్రం సీరియస్‌గా ఉంటారు. హెన్నా, హెయిర్ డై, మార్కెట్‌లో దొరికే వివిధ ప్రొడక్ట్స్ వాడి తెల్ల జుట్టు కాస్తా నల్లగా మార్చుకుంటున్నారు. అయితే, హెన్నాలో కొన్ని సహజ పదార్థాలను కలిపి వాడటం ద్వారా తెల్ల జుట్టు సమస్యకు చెక్ పెట్టవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. తెల్ల జుట్టును సహజంగానే నల్లగా మార్చుకోవడానికి కొన్ని పదార్థాల్ని హెన్నాలో కలిపి వాడితే మంచి ఫలితాలుంటాయని వారు చెబుతున్నారు. వీటి వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవంటున్నారు. ఇంతకీ హెన్నాలో కలిపే ఆ నేచురల్ పదార్థాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. ఈ రోజుల్లో జుట్టు సమస్యలకు హెన్నా బెస్ట్ ఆప్షన్. గోరింటాకులతో రెడీ చేసుకునే హెన్నా జుట్టు ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తుంది. వెంట్రుకలు సహజంగా నలుపు, ఎరుపు రంగులోకి మారేందుకు హెన్నా వాడుతుంటారు. జుట్టుకు మంచి రంగు అందించడమే కాకుండా.. పోషణకు కూడా హెన్నా బాగా సహకరిస్తుంది. హెన్నా.. జుట్టు పెరిగేందుకు కూడా బాగా ఉపయోగపడుతుంది. అయితే, హెన్నాలో కొన్ని పదార్థాలు కలిపి వాడితే సహజంగానే తెల్ల జుట్టుకు చెక్ పెట్టవచ్చంటున్నారు నిపుణులు. జుట్టు ఆరోగ్యానికి ఉసిరి ఎంతో మేలు చేస్తుంది. ఉసిరిలో ఎన్నో పోషకాలు ఉన్నాయి. విటమిన్ సి, అవసరమైన కొవ్వు ఆమ్లాలు, యాంటీ ఆక్సిడెంట్లు మెండుగా ఉన్నాయి. ఈ పోషకాలన్నీ జుట్టుకు తగిన పోషణ అందిస్తాయి. జుట్టుకు ఆరోగ్యంగా ఉంచడంలో ఉసిరి పొడి కీలక పాత్ర పోషిస్తుంది. ఆయుర్వేద నిపుణుల ప్రకారం జుట్టు రాలే సమస్యను తగ్గించడంలో ఉసిరి ఎంతో మేలు చేస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గించడమే కాకుండా.. వెంట్రుకలు తెల్లబడకుండా ఉసిరి మెరుగ్గా పనిచేస్తుందట. ఈ హెయిర్ ప్యాక్ కోసం ముందుగా నాలుగు స్పూన్ల ఉసిరి పొడిని తీసుకోండి. ఉసిరి పొడిని నీళ్లల్లో కలిపి పేస్టులా చేసుకోండి. ఈ మిశ్రమంలో రెండు స్పూన్ల హెన్నా వేసి బాగా మిక్స్ చేసుకోండి. కాసేపు తర్వాత ఈ ప్యాక్‌ను జుట్టుకు బాగా అప్లై చేయండి. జుట్టు కుదళ్ల వరకు అప్లై చేయండి. ఈ హెయిర్ మాస్క్‌ను ఒక గంట పాటు అలాగే ఉంచాలి. ఆ తర్వాత తేలికపాటి షాంపూతో తలస్నానం చేస్తే సరిపోతుంది. వారానికి రెండు నుంచి మూడు సార్లు ఇలా చేస్తే మంచి ఫలితాలుంటాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ˊతాబ్దాలుగా ఆయుర్వేదం అనేక వ్యాధుల్ని నయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఆయుర్వేద చిట్కాలు ఇప్పటికీ సమర్థవంతంగా పనిచేస్తున్నాయి. ఇక, బ్రాహ్మి మొక్క, వేర్లు, పువ్వుల్లో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. ఇక, బ్రాహ్మి పౌడర్ మార్కెట్లో దొరకుతుంది. ఇది జుట్టుకు తగిన పోషణ అందిస్తుంది. తలపై సహజ రక్షణ పొరను సృష్టిస్తుంది. దీంతో, పొల్యూషన్, దుమ్ము, ధూళి ఎఫెక్ట్ నుంచి కేశాలను రక్షిస్తుంది. అంతేకాకుండా తెల్ల జుట్టును సహజంగానే నల్లగా మారుస్తుంది.ఈ హెయిర్ ప్యాక్ కోసం ముందుగా రెండు నుంచి మూడు స్పూన్ల బ్రాహ్మి పౌడర్ తీసుకోండి. ఈ పొడిని నీళ్లల్లో కలిపి చిక్కటి పేస్టులా చేసుకోండి. ఈ మిశ్రమంలో రెండు స్పూన్ల హెన్నా వేసి బాగా మిక్స్ చేసుకోండి. కాసేపు తర్వాత ఈ ప్యాక్‌ను జుట్టుకు బాగా అప్లై చేయండి.

# దిక్కుతోచని శనగ రైతు

## పేరుకుపోయిన 14 లక్షల క్వింటాళ్ల నిల్వలు.. గిట్టుబాటు ధర రాక కోల్డ్‌స్టోరేజీలోనే



**ఒంగోలు, పతాకం న్యూస్:** శనగ రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. రెండేళ్లుగా 14 లక్షల క్వింటాళ్ల నిల్వలు పేరుకుపోయాయి. ధర పెరిగితే అమ్ముకుందామని కోల్ట్ స్టోరేజీల్లో పెట్టారు. ఎంతకాలం ఉంచుతారో చూద్దామంటూ వ్యాపారులు కొనకుండా దోబూచులాడుతున్నారు. ధర పెంచడం లేదు. గతేడాది క్వింటాలు ధర రూ.10 వేలు ఉండగా, ఇప్పుడు రూ.5,400కు పడిపోయింది. ఈ ధరకు అమ్మితే నష్టం తప్పదని రైతులు వాపోతున్నారు. మళ్లీ సీజన్ రానే వచ్చింది. శనగ సాగుపై రైతులు ఇప్పుడు సందిగ్ధంలో ఉన్నారు. గతేడాది పండించిన పంట అలాగే ఉండడంతో మళ్లీ పంట వేస్తే పరిస్థితి ఏమిటనే ఆందోళనలో పడ్డారు. ప్రకాశం జిల్లాలో లక్ష ఎకరాల్లోపైగా శనగ సాగు ఉంది. మిగతా పంటలతో పోలిస్తే పెట్టుబడి కొంత తక్కువ. కౌలు రైతులు కూడా శనగను సాగు చేస్తున్నారు. పొగాకు పంటకు ప్రత్యామ్నాయంగా పదేళ్ల క్రితం రైతులను శనగ వైపు మళ్లించారు. కోస్తా మండలాలతోపాటు పశ్చిమ ప్రాంతంలోని గిద్దలూరు నియోజకవర్గంలోనూ శనగ విస్తారంగా సాగులో ఉంది. జిల్లాలో శనగ సాగుకు వాతావరణం కూడా అనుకూలం. పత్తికి ధరల్లేక దాన్ని వదిలేశారు. ఈ భూముల్లోనూ శనగ సాగు పెరిగింది. పొగాకు పంటకు ధరల్లేక గతంలో రైతులు ఆత్మహత్యల బాట పట్టారు. అప్పుడు దీనికి ప్రత్యామ్నాయంగా శనగ వేశారు. ప్రభుత్వం సబ్సిడీ విత్తనాలు ఇచ్చి రైతులను ప్రోత్సహించింది. దీంతో, శనగ సాగు అనేక జిల్లాల్లో గణనీయంగా పెరిగింది.

దేశీయ అవసరాలు కూడా ఉన్నాయి. అయితే, అంతర్జాతీయ ఒప్పందాల్లో భాగంగా శనగ దిగుమతులపై సుంకాలను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ఎత్తేసింది. దీంతో, కెనడా, ఆస్ట్రేలియా దేశాల నుంచి లక్షల టన్నుల శనగలు దిగుమతి అవుతున్నాయి. దీంతో, రాష్ట్రాల్లో పండించే శనగల వినియోగం తగ్గింది. కొనడానికి వ్యాపారులు ముందుకు రావడం లేదు. రైతులు రోడ్డెక్కాక అప్పుడు ధరలు తగ్గించి మొక్కుబడిగా కొంత కొంటున్నారు. కోల్ట్‌స్టోరేజీల్లో పెడితే ఏడాదికి క్వింటాలు బరువు ఉండే బస్తాకు కనీసం రూ.150 చెల్లించాలి. రైతులకు ఇదొక భారం. ఇప్పుడు కొందరు రెండేళ్లుగా కూడా నిల్వ చేశారు. ఈ ఏడాది పండిన శనగలూ 80 శాతం నిల్వ ఉన్నాయి. రైతులను ఆదుకోవడానికి ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తామని గత ఎన్నికల్లో టిడిపి అధినేత, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించినా ఇప్పుడు దాని ఊసే లేదు. కనీసం రైతు భరోసా కేంద్రాల ద్వారానైనా ప్రభుత్వం కొనే పరిస్థితి లేదు.

రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై శనగ విత్తనాలు ఇస్తోంది. ఈ విత్తనాలను కాంట్రాక్టర్లు రైతుల నుంచి క్వింటాలు రూ.5,400కు సేకరించి స్వల్పంగా శుద్ధి చేసి ప్రభుత్వానికి రూ.7,900కు సరఫరా చేస్తున్నారు. వీటిని మళ్లీ వ్యవసాయ శాఖ 25 శాతం సబ్సిడీ ఇస్తూ రైతులకు రూ.5,850కు అమ్ముతోంది. రైతులకు ఇచ్చే సబ్సిడీ విత్తనాల ధర కంటే తక్కువగా పంట ధర ఉంది. కోల్ట్‌స్టోరేజీల్లో రైతులు నిల్వ చేసిన పంటనే కాంట్రాక్టర్లు కొనుగోలు చేసి తిరిగి ప్రభుత్వానికి సరఫరా చేస్తున్నారు.

# భారత చమురు కంపెనీలపై అమెరికా ఆంక్షలు




**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** ఇరాన్‌తో చమురు వ్యాపారంపై అమెరికా ఇటీవల విధించిన ఆర్థిక ఆంక్షలు ఎదుర్కొంటున్న కంపెనీల్లో భారత్‌కు చెందినవి కూడా ఉన్నాయి. అమెరికా విదేశాంగ శాఖ మొత్తం 17 సంస్థలు, వ్యక్తులు, నౌకలపై ఆంక్షలు విధించింది. ఈ జాబితాలో భారత్‌కు చెందిన టిఆర్6 పెట్రో కంపెనీ, ఆర్‌ఎన్ షిప్ మేనేజ్‌మెంట్ సంస్థలతో పాటు కొంతమంది వ్యక్తుల పేర్లు కూడా ఉన్నాయి. ఇందులో టిఆర్6 పెట్రో ఇండియా అక్టోబర్ 2024, జూన్ 2025 మధ్య ఇరాన్ నుండి 80 లక్షల డాలర్లకు పైగా విలువైన బిటుమెన్‌ను దిగుమతి చేసుకున్నట్లు సమాచారం. ఇది మహారాష్ట్ర కేంద్రంగా పని చేస్తోంది. దీనితో పాటు భారతీయ పౌరులైన జైర్ హుస్సేన్ ఇక్బాల్ హుస్సేన్ సయ్యద్, జుల్ఫికర్ హుస్సేన్ రిజ్వీ సయ్యద్ కూడా ఆంక్షలు ఎదుర్కొంటున్న వారిలో ఉన్నారు. అమెరికా ప్రభుత్వం ఇరాన్ ముడి చమురును వివిధ దేశాలకు సరఫరా చేయకుండా అడ్డుకొనేందుకు పలు సంస్థలు, వ్యక్తులపై ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. ఇరాన్‌కు చెందిన ప్రముఖ ప్రయివేటు ఎయిర్‌లైన్స్, మహాన్‌ఎయిర్, యాజ్‌డ్ ఇంటర్నేషనల్ ఎయిర్వేస్‌పై కూడా ట్రంప్ ఆంక్షలు విధించారు. ఈ విమానయాన సంస్థలు ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్(ఐఆర్‌జిసి)తో సన్నిహితంగా పని చేస్తున్నాయని యుఎస్ ఆరోపిస్తోంది. అమెరికా ఏకపక్ష ఆంక్షల వల్ల ఇరాన్ ఆర్థిక ఒత్తిడిలో పడిపోయే అవకాశం ఉన్నదని విశ్లేషకులు అంటున్నారు. అమెరికా ఆంక్షల నేపథ్యంలో రష్యన్ చమురు దిగుమతులను నిలిపివేసినట్లు ముకేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ పేర్కొంది. గుజరాత్‌లోని రిఫైనరీ స్పెషల్ ఎకనామిక్ జోన్ (సెజ్) జామ్‌నగర్‌లో ఉన్న తమ ఎగుమతి ఆధారిత రిఫైనరీలో నవంబర్ 20 నుండి రష్యన్ ముడి చమురు దిగుమతులను ఆపేసినట్లు పేర్కొంది. రష్యా చమురుపై అమెరికా, యూరోపియన్ యూనియన్ (ఇయు) విధించిన తీవ్ర ఆంక్షల నేపథ్యంలో రిలయన్స్ ఈ నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ 1 నుండి తమ జామ్‌నగర్ సెజ్ రిఫైనరీ నుండి ఎగుమతి అయ్యే అన్ని ఇంధన ఉత్పత్తులు రష్యాయేతర ముడి చమురును ఉపయోగించి తయారు చేయబడతాయని పేర్కొంది.




### రెండు రోజుల్లోనే ముగిసిన 'యాషెస్' టెస్టు

# ఇంగ్లాండ్‌పై ఆస్ట్రేలియా ఘన విజయం



2025 యాషెస్‌లో ఆస్ట్రేలియా శుభారంభం చేసింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టు మ్యాచ్?లో ఇంగ్లాండ్?పై ఘన విజయం సాధించింది. 205 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్ 2 వికెట్లు కోల్పోయి 28.2 ఓవర్లలోనే ఛేదించడం విశేషం. ఓపెనర్ ట్రావిస్ హెడ్ (123 పరుగులు) సెంచరీతో కదంతొక్కగా, మార్నస్ లబుషేన్ (51) హాఫ్ సెంచరీతో రాణించాడు. దీంతో ఆసీస్ అలవోకగా విజయం అందుకుంది. ఇంగ్లాండ్ బౌలర్లలో బ్రెండన్ కార్స్ 2 వికెట్లు పడగొట్టాడు.అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో మొదటి రోజే ఇంగ్లాండ్ 179 పరుగులకే ఆలౌట్ అయ్యింది. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన ఆసీస్ కూడా తొలి రోజే 9 వికెట్లు కోల్పోయింది. ఇక ఓవర్‌నైట్ స్కోర్ 123-9తో రెండో రోజు ఆట ప్రారంభించిన ఆసీస్ 132 పరుగులకు ఆలౌటైంది. దీంతో ఇంగ్లాండ్?కు 47 పరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది.

ఇన్నింగ్స్‌లోనూ ఇంగ్లాండ్ బ్యాటింగ్ తేలిపోయింది. ఆసీస్ బౌలర్ల ధాటికి 164 పరుగులకే కుప్పకూలిపోయింది. దీంతో 205 రన్స్ టార్గెట్‌తో ఆసీస్ బరిలోకి దిగి 28 ఓవర్లలోనే పూర్తి చేసింది. దీంతో రెండు రోజుల్లోనే టెస్టు మ్యాచ్ ముగిసింది. ఇక ఇరుజట్ల మధ్య రెండో టెస్టు మ్యాచ్ డిసెంబర్ 4న ప్రారంభం కానుంది.

# సౌతాఫ్రికాతో రెండో టెస్టు.. ముగిసిన తొలి రోజు ఆట

## సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 247/6




గువహటిలోని బర్సపరా స్టేడియం వేదికగా భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న రెండో టెస్టు తొలి రోజు ఆట హోరాహోరీగా సాగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న దక్షిణాఫ్రికా, భారత బౌలర్ల ధాటికి క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. ఆట ముగిసే సమయానికి సఫారీ జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 81.5 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 247 పరుగులు చేసింది. భారత స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ మూడు కీలక వికెట్లతో దక్షిణాఫ్రికాను దెబ్బ తీయగా, పేసర్లు బుమ్రా, సిరాజ్‌తో పాటు జడేజా తలా ఒక వికెట్ పడగొట్టారు. తొలుత బ్యాటింగ్ ప్రారంభించిన దక్షిణాఫ్రికాకు ఓపెనర్లు ఐడెన్ మార్ క్రమ్ (38), ర్యాన్ రికెల్టన్ (35) శుభారంభాన్ని అందించారు. భారత పేస్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొంటూ తొలి వికెట్‌కు 82 పరుగుల విలువైన భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ దశలో దక్షిణాఫ్రికా పటిష్ఠ స్థితిలో కనిపించింది. అయితే, ఒకే స్కోరు వద్ద వరుసగా రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. తొలుత బుమ్రా అద్భుతమైన బంతితో మార్ క్రమ్ ను బౌల్డ్ చేశాడు. ఆ వెంటనే కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో రికెల్టన్ కీపర్ పంత్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దీంతో సఫారీలు 82/0 నుంచి 82/2 స్కోరుతో ఒక్కసారిగా ఒత్తిడిలోకి వెళ్లారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో కెప్టెన్ టెంబా బవుమా (41), ట్రిస్టన్ స్టబ్స్ (49) ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. వీరిద్దరూ సంయమనంతో ఆడుతూ మూడో వికెట్‌కు 84 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని రవీంద్ర జడేజా విడదీశాడు. జడేజా బౌలింగ్‌లో జైస్వాల్‌కు క్యాచ్ ఇచ్చి బవుమా పెవిలియన్ చేరాడు.

అర్ధశతకానికి కేవలం ఒక్క పరుగు దూరంలో స్టబ్స్‌ను కుల్దీప్ యాదవ్ రాహుల్ చేతికి చిక్కించాడు. ఆ తర్వాత కూడా భారత బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీశారు. వియాన్ ముల్డర్ (13)ను కుల్దీప్ ఔట్ చేయగా, టోనీ డి జోర్జి (28)ని మహమ్మద్ సిరాజ్ పెవిలియన్‌కు పంపాడు. దీంతో దక్షిణాఫ్రికా 246 పరుగుల వద్ద ఆరో వికెట్ కోల్పోయింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి సేనురన్ ముత్తుసామి (25), కైల్ వెర్రెయిన్ (1) క్రీజులో ఉన్నారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 3 వికెట్లు పడగొట్టగా... బుమ్రా, సిరాజ్, జడేజా తలా ఒక వికెట్ దక్కించుకున్నారు.




## అది బలహీన కాదు.. గొప్పశక్తి
# రష్మిక మందన్న



స్త్రీలంతా ఏకమైతే వారిని ఎవరూ ఆపలేరని వ్యాఖ్య

ప్రముఖ నటి రష్మిక మందన్న 'ఫెమినైన్ ఎనర్జీ' (స్త్రీ శక్తి)పై సోషల్ మీడియా వేదికగా ఓ ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. తన బిజీ షెడ్యూల్ నుంచి కొంత సమయం తీసుకుని, మహిళల్లో ఉండే ఈ ప్రత్యేక శక్తి గురించి తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

"ఫెమినైన్ ఎనర్జీలో ఏదో ప్రత్యేకత ఉంది. దాన్ని ఎలా వివరించాలో నాకు తెలియదు. కానీ, మనతో మనం నిజంగా కనెక్ట్ అయినప్పుడు, పరిస్థితులను, వ్యక్తులను ఇట్టే అర్థం చేసుకోగలుగుతాం. ఏదైనా తప్పు జరగబోతోందని మనసు ముందే చెబుతుంది. కానీ కొన్నిసార్లు జీవితంలోని సంక్లిష్టతల వల్ల దాన్ని పట్టించుకోం" అని రష్మిక తన ఇన్‌స్టాగ్రామ్ పోస్టులో పేర్కొన్నారు.

మహిళలు ఒకరికొకరు అండగా నిలవడం గురించి ఆమె ప్రస్తావిస్తూ, "మహిళలు ఒకరికొకరు అండగా నిలవడం, ఒకరి సమస్యలను మరొకరు ఓపికగా వినడం ఎంతో అద్భుతంగా అనిపిస్తుంది. అలాంటప్పుడు జీవితం మరికొంత సులభంగా మారుతుంది" అని తెలిపారు.

"ఈ ఫెమినైన్ ఎనర్జీని అర్థం చేసుకోవడానికి నాకు చాలా సమయం పట్టింది. ఇప్పుడు అర్థమైంది కాబట్టి, దీన్ని అన్ని విధాలా కాపాడుకుంటాను. ఫెమినైన్ ఎనర్జీ బలహీనమైంది కాదు. అది మృదువుగా ఉంటుంది. కానీ చాలా శక్తిమంతమైంది. ప్రేమతో నిండి ఉంటుంది. అలాంటి శక్తితో మహిళలందరూ ఏకమైతే, వారిని ఎవరూ ఆపలేరు" అంటూ తన పోస్ట్‌లో రష్మిక పేర్కొన్నారు.

## 'దండోరా' చిత్రంలో వేశ్య పాత్రలో
# బిందు మాధవి



'అవకాయ బిర్యానీ' చిత్రంతో తెలుగు తెరకు పరిచయమై, ఆ తర్వాత బిగ్‌బాస్ విన్నర్‌గా నిలిచి మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి బిందు మాధవి, తన తదుపరి చిత్రంలో ఓ సవాలుతో కూడిన పాత్రలో కనిపించనున్నారు. ఆమె నటిస్తున్న 'దండోరా' సినిమాలో వేశ్య పాత్రను పోషిస్తున్నారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ఈ పాత్రను అంగీకరించడానికి గల కారణాలను వెల్లడించారు.

మురళీకాంత్ దర్శకత్వంలో, లైక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవీంద్ర బెనర్జీ ముప్పనేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంతో, పాత ఆచారాలు, హాస్యం, భావోద్వేగాల కలబోతగా 'దండోరా' తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవి కృష్ణ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ పాత్ర గురించి బిందు మాధవి మాట్లాడుతూ.. "దర్శకుడు

కథ చెప్పడానికి వచ్చినప్పుడు, సినిమా అప్పటికే సగం పూర్తయిందని చెప్పారు. దాంతో నా పాత్ర చిన్నదేమో అని మొదట వద్దనుకు న్నాను. కానీ కథ విన్న తర్వాత నా ఆలోచన పూర్తిగా మారి పోయింది. నా పాత్ర ఎంట్రీతోనే సినిమా మొత్తం మలుపు తిరుగుతుందని అర్థమైంది. కథలో అంతటి ప్రాధాన్యం ఉన్న పాత్ర కావడంతో వెంటనే అంగీకరించాను. ఆ క్షణంలోనే ఈ పాత్ర నాదే అని ఫిక్స్ అయ్యాను" అని వివరించారు. సాధారణంగా ఇలాంటి పాత్రలు చేయడానికి చాలా ధైర్యం కావాలని, అయితే కథలో ఉన్న బలం వల్లే తాను ఈ నిర్ణయం తీసుకున్నానని బిందు మాధవి స్పష్టం చేశారు.




# హీరోయిన్లకు ఎంత టాలెంట్ ఉన్నా.. వేస్ట్: రాశి ఖన్నా



టాలీవుడ్ నటి రాశీ ఖన్నా చేసిన కొన్ని వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. సినిమా ఇండస్ట్రీలో హీరోలకు, హీరోయిన్లకు మధ్య ఉన్న ప్రాధాన్యత, గౌరవం విషయంలో నెలకొన్న అసమానతపై ఆమె స్పందించారు. నటీనటుల మార్కెట్ విలువ ఎలా ఉన్నా, సినిమా సెట్స్‌లో మాత్రం అందరికీ సమాన గౌరవం దక్కాలని ఆమె అభిప్రాయపడ్డారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన రాశీ ఖన్నా, "మన దేశంలో చాలా కాలంగా హీరో వర్షిప్ కల్చర్ ఉంది. హీరోలు బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధిస్తారని అందరూ నమ్ముతారు. అది నిజమే కావచ్చు, కానీ మార్కెట్ అనేది జెండర్‌పై కాదు, టాలెంట్‌పై ఆధారపడి ఉంటుంది" అని స్పష్టం చేశారు. తెరపై ఎవరికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలనేది వారి మార్కెట్ నిర్ణయిస్తుందని, కానీ సెట్స్‌లో మాత్రం ఆ తేడా చూపించకూడదని అన్నారు. మహిళా నటీమణుల పట్ల ప్రవర్తన, వారికి కల్పించే సదుపాయాలు, ఇచ్చే గౌరవంలో ఎలాంటి వ్యత్యాసం ఉండకూడదని ఆమె పేర్కొన్నారు. 'ఊహలు గుసగుసలాడే' చిత్రంతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన రాశీ ఖన్నా, ఆ తర్వాత పలు విజయవంతమైన చిత్రాల్లో నటించారు. మధ్యలో కొంత గ్యాప్ తీసుకుని, బాలీవుడ్‌లో కూడా తనను తాను నిరూపించుకున్నారు. ఇటీవల 'తెలుసు కదా' సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న ఆమె, ప్రస్తుతం పవన్ కల్యాణ్ నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్నారు. ప్రస్తుతం రాశీ ఖన్నా చేసిన ఈ వ్యాఖ్యలపై నెటిజన్ల నుంచి విస్తృత మద్దతు లభిస్తోంది. ఇండస్ట్రీలో మహిళా నటీనటులకు కూడా సమాన గౌరవం ఇవ్వాలంటూ చాలా మంది ఆమె అభిప్రాయంతో ఏకీభవిస్తున్నారు.

Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**